# తెలుగు వ్యాకరణము

**1వ తరగతి**

| వర్ణమాల | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ | | | |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | | | | |
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష | ఱ | | |
| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |


| వర్ణమాల | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ | |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | | |
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష | ఱ |

# తెలుగు వ్యాకరణము

## 2వ తరగతి

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ

ఎ ఏ ఐ ఒ ఓ ఔ ఁ ం ః

క ఖ గ ఘ ఙ

చ ౘ ఛ జ ౙ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ల వ శ

ష స హ ళ క్ష ఱ



అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ
ఎ ఏ ఐ ఒ ఓ ఔ ఁ ం ః
క ఖ గ ఘ ఙ చ ౘ ఛ జ ౙ ఝ ఞ
ట ఠ డ ఢ ణ త థ ద ధ న
ప ఫ బ భ మ య ర ల వ
శ ష స హ ళ క్ష ఱ

# తెలుగు వ్యాకరణము

## 3వ తరగతి

### వర్ణమాల

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ

ఎ ఏ ఐ ఒ ఓ ఔ ఁ ం ః

క ఖ గ ఘ ఙ

చ ౘ ఛ జ ౙ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ల వ శ ష

స హ ళ క్ష ఱ



### VI. భాషను గురించి తెలుసుకుందాం!

**(అ) "అమల మంచి బాలిక" ....... ఇది ఒక వాక్యం.**

"అమల" – ఇది ఒక పదం.

దీంట్లో అ మ ల అక్షరాలు ఉన్నవి.

వాక్యం కొన్ని పదాలతో ఏర్పడుతుంది. పదాలు కొన్ని అక్షరాలతో ఏర్పడుతాయి. మనం పలికే ధ్వనులకు గుర్తులను ఏర్పరుచుకున్నాం. ఈ గుర్తులనే అక్షరాలు అంటాం. ఆ అక్షరాలన్నిటిని కలిపి "వర్ణమాల" అంటున్నాం. వర్ణమాలలో 'అ' నుంచి 'ఔ' వరకు గల అక్షరాలను 'అచ్చులు' అంటారు. ఁ, ం, ః లను ఉభయాక్షరాలు అంటారు.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ఎ ఏ ఐ ఒ ఓ ఔ

'క' నుండి 'ఱ' వరకు గల అక్షరాలను 'హల్లులు' అంటారు.

# తెలుగు వ్యాకరణము

**"క, గ, చ, జ, ట, డ, త, ద, ప, బ"** వంటి అక్షరాలను తేలికగా పలుకుతాం. ఇట్లా తేలికగా పలికే అక్షరాలను **"అల్ప ప్రాణాక్షరాలు"** అంటారు.

**"ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ , ధ, ఫ, భ "** వంటి అక్షరాలను ఒత్తి పలుకుతాం. ఇట్లా పలికే వాటిని **"మహా ప్రాణాక్షరాలు"** అంటారు.





| | | |
|---|---|---|
| అటక | – | ఆట |
| ఇల | – | ఈగ |
| ఉడత | – | ఊయల |
| ఎలుక | – | ఏతం |
| ఒకటి | – | ఓడ |

పై పదాలలో అక్షరాలు చదివారు కదా! అచ్చులలో పొట్టిగా పలికే వాటిని 'హ్రస్వాలు' అని, దీర్ఘం తీసి పలికే వాటిని 'దీర్ఘాలు' అని అంటారు.

ప్ప క్క గ్గ చ్చ జ్జ ట్ట త్త ద్ద న్న

ఒక హల్లుకు అదే హల్లు ఒత్తుగా చేరితే వాటిని "ద్విత్వాలు" లేదా "ద్విత్వాక్షరాలు" అంటారు.

# తెలుగు వ్యాకరణము

| | | | | | |
|---|---|---|---|---|---|
| క్తి | డ్గ | ర్మ | ర్జు | న్యా | వ్య |
| త్వం | ర్య | శ్మి | ష్ణా | ర్ణ | క్ర |

పై అక్షరాలను గమనించారు గదా! ఇట్లా ఒక హల్లుకు మరొక హల్లు ఒత్తుగా చేరితే దాన్ని 'సంయుక్తాక్షరం' అంటారు.



## VI. భాషను గురించి తెలుసుకుందాం!

**(అ) కింది పదాలను ధారాళంగా, స్పష్టంగా చదువండి.**

శాస్త్రం రాష్ట్రం జ్యోత్స్న ఈర్ష్య సామర్థ్యం సత్త్వం

**(ఆ) కింది అక్షరాలను స్పష్టంగా పలకండి.**

స్త్రం ష్ట్రం త్స్న ర్ష్య ర్థ్య త్త్వం

పై అక్షరాలు చూశారు కదా! ఇక్కడ ఒక హల్లుకు రెండు హల్లుల ఒత్తులు చేరాయి.

ఇట్లా ఒక హల్లుకు రెండు ఒత్తులు చేరితే వాటిని "సంశ్లేష" అక్షరాలు అంటారు.

# తెలుగు వ్యాకరణము

## 4వ తరగతి

# 1. వర్ణమాల

I. కింది వర్ణమాలను చూడండి. అక్షరాలను చదువండి.

**అచ్చులు**

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ

ఎ ఏ ఐ ఒ ఓ ఔ ఁ ం ః

**హల్లులు**

క ఖ గ ఘ ఙ

చ ౘ ఛ జ ౙ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ


య ర ల వ శ ష స హ ళ క్ష ఱ

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ |
| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ |

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ |
| ె | ే | ై | ొ | ో | ౌ |

# తెలుగు వ్యాకరణము

 - జొన్న - న్న - ‘ న ’ ఒత్తు

 - కప్ప - ప్ప - ‘ ప ’ ఒత్తు

 - కొబ్బరి - బ్బ - ‘ బ ’ ఒత్తు

 - గుమ్మడి - మ్మ - ‘ మ ’ ఒత్తు


 - పొయ్యి - య్య - ‘ య ’ ఒత్తు

 - తొర్ర - ర్ర - ‘ ర ’ ఒత్తు

 - అల్లం - ల్ల - ‘ ల ’ ఒత్తు

 - గవ్వ - వ్వ - ‘ వ ’ ఒత్తు

 - బస్సు - స్సు - ‘ స ’ ఒత్తు

 - కళ్ళు - ళ్ళు - ‘ ళ ’ ఒత్తు

| గుణింతం | | పదాలు | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| తలకట్టు | ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న |
| దీర్ఘం | ా | కాడ | గాలం | చాయ | జామ | టాక | డాబా | తాత | దానం | నావ |
| గుడి | ి | కిటికి | గిలక | చివర | జింక | ఒకటి | డింగరి | తిలకం | దివిటి | నిజం |
| గుడిదీర్ఘం | ీ | కీటకం | గీత | చీర | జీడి | టీకా | డీలా | తీగ | దీపం | నీడ |
| కొమ్ము | ు | కుండ | గుడి | చురుకు | రాజు | కాటు | శివుడు | తురుము | దురద | నుదురు |
| కొమ్ముదీర్ఘం | ూ | కూజా | గూడు | చూరు | జూలు | టూరు | గూడూరు | తూము | దూరం | నూరు |
| ఎత్వం | ె | కెరటం | గెలుపు | చెలిక | జెండా | టెంక | దండెం | తెలుపు | పందెం | నెల |
| ఏత్వందీర్ఘం | ే | కేక | గేదె | చేను | జేబు | టేకు | డేరా | తేలు | దేవుడు | నేల |
| ఐత్వం | ై | కైక | గైదు | చైనా | జైలు | టైరు | డైరీ | తైలం | దైవం | నైజం |
| ఒత్వం | ొ | కొడుకు | గొడుగు | చొరవ | జొ | టొ | డొంక | తొందర | దొర | నొసలు |
| ఓత్వందీర్ఘం | ో | కోడలు | గోడ | చోటు | జోల | టోపి | డోలు | తోట | దోస | నోరు |
| ఔత్వం | ౌ | కౌముది | గౌరి | చౌక | జౌళి | టౌను | డౌటు | తౌడు | దౌడు | నౌకరు |
| సున్న (అనుస్వారం) | ం | కంప | గంప | చందనం | జంతువు | టంకం | డంబం | తంగేడు | దంచు | నంది |

# తెలుగు వ్యాకరణము

## పదాలు

| ప | బ | మ | య | ర | ల | వ | శ | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| పాట | బాజా | మామ | యాగం | రాగం | లాభం | వాన | శాపం | సాగర్ | హారం | భళా |
| పిలక | బిరదా | మిరప | హాయి | రింగు | లివరు | వింత | శిరం | సినిమా | హిమం | తాళి |
| పీట | బీర | మీగడ | ఓయీ | రీలు | లీటరు | వీధి | శీతలం | సీసా | హీనం | ఖాళీ |
| పులుపు | బురద | ముసుగు | యువత | రుచి | లుంగి | వాయువు | శునకం | సుందరం | హుండి | తళుకు |
| పూలు | బూటు | మూలుగు | యూరప్ | రూపం | లూటీ | మావూరు | శూలం | సూది | హూనం | ళూ |
| పెరుగు | బెరడు | మెడ | పోయెను | రెండు | లెంప | వెదురు | కాశె | సెలవు | హెలెన్ | ళె |
| పేరు | బేడీలు | మేడ | యే | రేగుమండ | లేత | వేరు | శేషం | సేరు | హేమం | కళేబరం |
| పైసలు | బైరాగి | మైదాకు | యై | రైతు | లైను | వైరం | శైలి | సైకిలు | హైరానా | ళై |
| పొగరు | బొంగరం | మొసలి | యొక | రొద | లొసుగు | వొ | శొంఠి | సొగసు | హొయలు | ళొ |
| పోరు | బోనం | మోసం | యోగి | రోకలి | లోటు | పోవోయి | శోభ | సోమరి | హోరు | కాళోజి |
| పౌదరు | బౌ | మౌనం | యౌ | రౌతు | లౌకికం | వౌ | శౌరి | సౌధం | హౌరా | ళౌ |
| పందెం | బంతి | మందం | యంత్రం | రంపం | లంక | వంద | శంఖం | సంబరం | హంస | తాళం |

# తెలుగు వ్యాకరణము

## 5. ఒత్తుల పదాలు - చదువడం

I. కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చదవండి. ఒత్తు అక్షరాన్ని గుర్తించి 'గుర్తు'ను ☐ లో రాయండి.

 - నక్క - క్క - ' క ' ఒత్తు ☐

 - మొగ్గ - గ్గ - ' గ ' ఒత్తు ☐


 - పుచ్చకాయ - చ్చ - ' చ ' ఒత్తు ☐

 - గజ్జెలు - జ్జె - ' జ ' ఒత్తు ☐

 - పిట్ట - ట్ట - ' ట ' ఒత్తు ☐

 - గొడ్డలి - డ్డ - ' డ ' ఒత్తు ☐

 - నత్త - త్త - ' త ' ఒత్తు ☐

 - అద్దం - ద్ద - ' ద ' ఒత్తు ☐

# తెలుగు వ్యాకరణము

## VI. భాషను గురించి తెలుసుకుందాం



(అ) అచ్చులు, హల్లులు గురించి తెలుసు కదా! పాఠం చదువండి. పాఠంలోని అచ్చు అక్షరాలు, హల్లు అక్షరాలు రాయండి.

(ఆ) 2వ పేజీలోని వర్ణమాల చూడండి. వాటిలో మీకు తెలువని అక్షరాలు ఏమున్నాయో చెప్పండి.

☐ లోని అక్షరాలు ప్రస్తుతం వాడుకలో లేవు. ఁ, ం, ః లను ఉభయాక్షరాలని అంటారు. ' ఁ ' పద్యాలలో, ప్రాచీన గ్రంథాలలో కనిపిస్తుంది.

"ౘ, ౙ, ఱ" వీటిని ఎట్లా పలుకుతారు? తెలుసుకొని పలకండి. ౘ, ౙ, ఱ లకు బదులుగా ఇప్పుడు 'చ, జ, ర' అక్షరాలను రాస్తున్నారు. ఈ అక్షరాలున్న పదాలున్నాయి. వాటిని చదువండి.

| ౘ | ౙ | ఱ |
|---|---|---|
| ౘలి - చలి | ౙల్లెడ - జల్లెడ | ఱంపం - రంపం |
| ౘలువ - చలువ | ౙంకు - జంకు | ఱంకె - రంకె |
| ౘన్నీళ్ళు - చన్నీళ్ళు | ౙమ - జమ | ఱెక్క - రెక్క |
| ౘందమామ - చందమామ | ౙంగుపిల్లి - జంగుపిల్లి | ఱొమ్ము - రొమ్ము |

## IV. కింది పదాలను చూడండి. గులాబి రంగు అక్షరాల మధ్య తేడాను చెప్పండి. ఆ అక్షరాలను స్పష్టంగా పలుకండి.

అక్క - తర్కం

'అక్క' లో 'క' కు అదే ఒత్తు ( ్క ) గా వచ్చింది.

'తర్కం' లో 'ర' కు 'క' ఒత్తు ( ్క ) గా వచ్చింది.

ఒక హల్లుకు అదే హల్లు ఒత్తుగా వస్తే ద్విత్వం అంటారు కదా! 'క్క' - ద్విత్వం

ఒక హల్లుకు వేరే హల్లు ఒత్తుగా వస్తే సంయుక్తాక్షరం అంటారు. 'ర్క' - సంయుక్తం

లక్ష్మి తెలివైన బాలిక. ఆమె రోజూ కథల పుస్తకాలు చదువుతుంది.

పై వాక్యంలో 'లక్ష్మి' నామవాచక పదం. 'ఆమె' అనే పదాన్ని లక్ష్మికి బదులుగా వాడారు. నామ వాచకానికి బదులుగా వాడే పదాలను **"సర్వనామాలు"** అంటారు.


# తెలుగు వ్యాకరణము

(ఆ) కింది పేరా చదువండి. గీత గీసిన పదాలు గమనించండి.

రాజు, రఫీ, శివ, శ్రావణి, రాధిక, సుల్తానా హైదరాబాద్‌లో జరిగే బాలల మేళాకు వచ్చారు. వీరు కరీంనగర్, వరంగల్లు, నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల నుంచి వచ్చారు. వాళ్ళంతా వాళ్ళ ఊర్లలో దొరికే పండ్లు వెంట తెచ్చుకున్నారు. ఒకరేమో అరటి, జామ, మరొకరు బత్తాయి, సపోటా, అట్లా ఒక్కొక్కరు ఒక్కొక్కరకం పండ్లు తెచ్చారు. అందరు కలిసి ఆ పండ్లను తిన్నారు. వాళ్ళందరూ మంచి స్నేహితులయ్యారు.

గీత గీసిన పదాల్లో వ్యక్తుల పేర్లు, జిల్లాల పేర్లు, పండ్ల పేర్లు ఉన్నాయి కదా! ఇట్లా వ్యక్తుల, వస్తువుల, ప్రాంతాల పేర్లను తెలిపే వాటిని "నామవాచకాలు" అంటారు. మీకు తెలిసిన మరికొన్ని నామవాచక పదాలు రాయండి.

## VI. భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది వాక్యాలు గమనించండి.

(1) తాత గుడికి వెళ్ళాడు.

(2) నాన్న పొలం నుంచి వచ్చాడు.

(3) రాధ పుస్తకం చదువుతున్నది.

(4) పిల్లలు ఆటలు ఆడుతున్నారు.







గీత గీసిన పదాలు తాత, నాన్న, రాధ, పిల్లలు చేసిన పనిని తెలియజేస్తున్నాయి కదా! ఇట్లా పనిని తెలియజేసే పదాలను **"క్రియాపదాలు"** అంటారు. ఇట్లాంటి **"క్రియా పదాలు"** పాఠంలో గుర్తించి రాయండి.

- పాలపిట్ట అందంగా ఉన్నది.
- నేను జాతరలో ఎర్రని గాజులు కొన్న.
- వేపకాయ చేదుగా ఉంటుంది.
- మల్లెపూలు మంచి వాసన ఇస్తాయి.
- రేష్మ చక్కగా పాడుతున్నది.
- రహీం, యూసుఫ్‌లు ఇష్టంగా బడికి పోతారు.

పై వాక్యాలలోని గీత గీసిన పదాలు గమనించండి.

'అందంగా, ఎర్రని, చేదుగా, మంచి' అనేవి గుణాన్ని తెలిపే పదాలు. ఇట్లా **గుణాలను తెలిపే పదాలను 'విశేషణాలు' అంటారు.**

**(ఆ) కింది వాక్యాలు చదువండి.**

(1) ప్రతి దినం నేను వ్యాయామం చేస్తాను.

(2) తల్లి తన పిల్లల్ని అనుక్షణం కంటికిరెప్పలా కాపాడుతుంది.

(3) ఆహా! ఈ భవనం ఎంత అందంగా ఉన్నది.

(4) ఓహో! ఈ తోట నందనవనంలా ఉన్నది.

ప్రతి, అను, ఆహా, ఓహో, మొదలైన పదాలు ఉన్నాయి. వీటిని **'అవ్యయాలు'** అంటారు.

## VI. భాషను గురించి తెలుసుకుందాం



**(అ) కింది వాక్యాలు చదువండి.**

మా ఊరు రామాపురం.

నేను రేపు ఊరికి వెళతాను.

పై వాక్యాల చివర చుక్క ( . ) ఉన్నది.

ఇలాంటి చుక్కను వాక్యాంతబిందువు అంటారు. ఈ వాక్యాంత బిందువునే 'ఫుల్‌స్టాప్' అంటారు.

**(ఆ) కింది వాక్యం చదువండి. పేర్ల మధ్య ఉన్న గుర్తును పరిశీలించండి.**

పూజిత, రోజీ, ఇక్బాల్ పరుగుపరుగున బస్సు దగ్గరకు వచ్చారు.

పై వాక్యంలో ( , ) గుర్తు పేర్ల మధ్య ఉన్నది. వాక్యంలో స్వల్పంగా విరామం ఇచ్చేచోట ( , ) స్వల్ప విరామ చిహ్నం [ కామా ( , ) ] ఉంచుతాం.

**(ఆ) కింది పేరాను చదువండి. ( ? ) ఈ గుర్తుకు '◯' చుట్టండి.**

రవి సెలవుల్లో తాతయ్యగారి ఇంటికి వెళ్ళాడు. దారిలో గోపయ్య ఎదురయ్యాడు. "ఎవరు బాబు నీవు? ఎవరింటికి పోవాలె? నీ పేరేమిటి? మీ ఊరు ఏది?" అంటూ ప్రశ్నించాడు. రవి చిరునవ్వుతో జవాబు చెప్పాడు.

**పిల్లలూ! నేను ( ? ) వాక్యం చివర ఉంటానని గుర్తించారు కదా! నన్ను ( ? ) 'ప్రశ్నార్థక చిహ్నం' అంటరు. నేను ( ? ) వాక్యాలకు చివరన ఉంటే ఆ వాక్యాలను "ప్రశ్నార్థక వాక్యాలు" అంటారు.**

**(ఇ) కింది పేరాను చదువండి. ( ! ) ఈ గుర్తుకు '◯' చుట్టండి.**

రాజును ఎక్కడికి వెళ్ళావని టీచర్ అడిగింది. "జూకు వెళ్ళాం టీచర్. అబ్బో! జూ ఎంత పెద్దగా ఉన్నదో! రకరకాల జంతువులు, పక్షులు చూశాం" అన్నాడు. "ఏ జంతువులు చూశారు?" అని టీచర్ రాజును అడిగింది. "బాబోయ్! పెద్ద సింహం చూశాను టీచర్!" అన్నాడు. "అట్లాగా! ఇంకా ఏమేం చూశావ్?" అని టీచర్ అడిగింది.

**పిల్లలూ! నేను ( ! ) ఆశ్చర్యకరమైన వాక్యాల చివర ఉంటానని గుర్తించారు కదా! నన్నేమంటారో తెలుసా! నన్ను ( ! ) "ఆశ్చర్యార్థక చిహ్నం" అంటారు. ఈ గుర్తు చివరగల వాక్యాలను "ఆశ్చర్యార్థక వాక్యాలంటారు". సంబోధన, ఆశ్చర్యం, సంతోషం, భయం మొదలైన భావాలను తెలిపే పదాల తర్వాత కూడా నన్ను ( ! ) ఉపయోగిస్తారు.**

# తెలుగు వ్యాకరణము

## 5వ తరగతి

## 1. వర్ణమాల

I. కింది వర్ణమాలను చూడండి. అక్షరాలను చదువండి.

**అచ్చులు**


| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | |

**హల్లులు**

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష | ఱ |

# తెలుగు వ్యాకరణము

## VI. భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది వాక్యాలు చదువండి. క్రియా పదాలను పట్టికలో రాయండి.

(1) ఇక్బాల్ బంతి ఆట ఆడుతున్నాడు.

(2) సంయుక్త పాట పాడింది.

(3) అమ్మ రేపు కొత్తబట్టలు కొని తెస్తుంది.

| జరిగిన పని | జరుగుతున్న పని | జరగబోయే పని |
|---|---|---|
| | | |

31 తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

పట్టికను నింపారు కదా!

'పాడింది', ఈ పదం జరిగిపోయిన పనిని గురించి తెలుపుతుంది కదా! ఇట్లా జరిగిపోయిన పనిని గురించి తెలిపే పదాలున్న వాక్యాలను 'భూతకాలపు' వాక్యాలు అంటారు.

'ఆడుతున్నాడు', ఈ పదం జరుగుతున్న పనిని తెలుపుతుంది కదా! ఇట్లా జరుగుతున్న పనిని గురించి తెలిపే పదాలున్న వాక్యాలను "వర్తమాన కాలపు" వాక్యాలు అంటారు. 'కొనితెస్తుంది' ఈ పదం జరుగబోయే పనిని తెలుపుతుంది కదా! ఇట్లా జరుగబోయే పనిని గురించి తెలిపే పదాలున్న వాక్యాలను 'భవిష్యత్ కాలపు' వాక్యాలు అంటారు.

## VI. భాషను గురించి తెలుసుకుందాం



**ఈ పాఠంలో ఉన్న క్రియాపదాలు కొన్ని కింద ఉన్నాయి. వాటిని పరిశీలించండి.**


**చూశాడు, కాలిపోయింది, పడిపోయాను** ఈ పదాలు వాక్యభావాన్ని పూర్తయినట్లుగా తెలుపుతున్నాయి కదా! ఇట్లా వాక్యభావాన్ని పూర్తిగా తెలిపే క్రియా పదాలను **'సమాపక క్రియలు'** అంటారు.

**చూసి, వచ్చి, తిని** ఇటువంటి క్రియా పదాలు పూర్తికాని పనిని తెలిపే పదాలు. ఈ పదాలు వాక్యభావాన్ని అసంపూర్తిగా తెలిపే క్రియా పదాలు. వీటిని **'అసమాపక క్రియలు'** అంటారు.

పాపవచ్చి భోజనం చేసింది (భూత కాలం)

పాపవచ్చి భోజనం చేస్తూ ఉన్నది. (వర్తమాన కాలం)

పాపవచ్చి భోజనం చేస్తుంది. (భవిష్యత్ కాలం)



(అ) కింది వాక్యాలు చదువండి.

(1) శివ గుర్రం కళ్ళాన్ని చేత్తో పట్టుకున్నాడు.

(2) ప్రజ్ఞ మొక్కలు నాటింది.

(3) మన ముఖ్యమంత్రి పండితులను సత్కరించాడు.

(ఆ) పై వాక్యాలకు సంబంధించిన ప్రశ్నార్థక వాక్యాలను చదువండి.

(1) గుర్రం కళ్ళాన్ని ఎవరు పట్టుకున్నారు?

(2) మొక్కలు ఎవరు నాటారు?

(3) పండితులను ఎవరు సత్కరించారు?

పిల్లలూ! పై వాక్యాలలో 'ఎవరు' అనే పదానికి సమాధానం వచ్చే వాటిని 'కర్త' అంటారు.

(1) శివ దేన్ని పట్టుకున్నాడు?


(2) ప్రజ్ఞ వేటిని నాటింది?

(3) మన ముఖ్యమంత్రి ఎవరిని సత్కరించాడు?

ఈ ప్రశ్నలలో 'ఎవరిని, దేనిని' అనే పదాలకు సమాధానంగా వచ్చే పదాలను 'కర్మ' అంటారు. పనిని తెలిపే పదాలను క్రియలు అంటారని తెలుసుకదా!

# తెలుగు వ్యాకరణము

## VI. భాషను గురించి తెలుసుకుందాం



**(అ) కింది వాక్యాలను చదువండి. క్రియాపదాల కింద గీత గీయండి.**

(1) పిల్లలు చెట్టు కింద ఆడుకొంటున్నారు.

(2) వెంకటయ్య నిద్రపోతున్నాడు.

(3) పోతన గొప్పకవి.

(4) కుంటాల జలపాతం అందమైనది.

1, 2 వాక్యాలకు, 3, 4 వాక్యాలకు గల భేదమేమి? 3, 4 వాక్యాలలో క్రియాపదం లేకపోయినా పూర్తి అర్థాన్ని ఇస్తున్నాయి కదా! ఇలాంటి వాటిని 'క్రియరహిత' వాక్యాలు అంటారు.

మరికొన్ని క్రియరహిత వాక్యాలు రాయండి.

ఉదా: సీతయ్య అమాయకుడు, మా ఊరు రామాపురం.

____________________________

____________________________

**(ఆ) కింది వాక్యాలు చదువండి.**

ఉదా: సైనికులు యుద్ధంలో పాల్గొన్నారు. <u>వీర</u> సైనికులు యుద్ధంలో పాల్గొన్నారు.

రెండవ వాక్యంలో 'సైనికులు' ముందు 'వీర' అనే పదం ఉంది కదా! ఇది 'కర్త' గురించి తెలిపే విశేషణ పదం. అలాగే కింది వాక్యాలు చదువండి. కర్తకు ముందు విశేషణ పదాలు చేర్చి రాయండి.

(1) నక్క సింహం దగ్గరకు వెళ్ళింది.

____________________________

(2) మల్లెలు తోటలో విరబూశాయి.

____________________________

(3) వెన్నెల ఆకాశం నిండా పరుచుకున్నది.

____________________________

# తెలుగు వ్యాకరణము

## VI. భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది వాక్యాలను చదువండి. గీత గీసిన అక్షరాలను, పదాలను గుర్తించండి.

(1) పాలు, సేమ్యాతో పాయసం చేస్తారు.

(2) జయ కోసం రామన్న బొమ్మలు తెచ్చాడు.

(3) శివ గురించి వాళ్ళ అమ్మ బడికి వెళ్ళింది.

(4) సుస్మితకు ప్రజ్ఞ చాకెట్లు ఇచ్చింది.

(5) హనుమంతుడు రాముని యొక్క దూతగా లంకకు వెళ్ళాడు.

పై వాక్యాలలో గీత గీసిన అక్షరాలను, పదాలను గమనించారు కదా! ఇవి లేకుంటే వాక్యాలు పూర్తి అర్థాన్ని ఇవ్వడం లేదు కదా! అంటే ఇవి వాక్యంలో పదాల మధ్య సంబంధాన్ని ఏర్పరుస్తున్నాయి. ఇలాంటి అక్షరాలను, పదాలను **'విభక్తి ప్రత్యయాలు'** అంటారు.

## VI. భాషను గురించి తెలుసుకుందాం



(అ) 'గోపిదప్పు' పాఠం చదువండి. ఆ పాఠంలో విభక్తి ప్రత్యయాల కింద గీత గీయండి. వాటిని చెప్పండి.

(ఆ) కింది వాక్యాలను విడదీసి రెండు వాక్యాలుగా రాయండి.

ఉదా: వ్యాసుడు కాశీనగరానికి వచ్చి, తపస్సు చేశాడు,

వ్యాసుడు కాశీనగరానికి వచ్చాడు. వ్యాసుడు తపస్సు చేశాడు.

(1) మాధవ్ మైదానానికి పోయి, ఖోఖో ఆట ఆడాడు.

______________________________________________

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. ప్రభవ | 11. ఈశ్వర | 21. సర్వజిత్తు | 31. హేవిళంబి | 41. ప్లవంగ | 51. పింగళ |
| 2. విభవ | 12. బహుధాన్య | 22. సర్వధారి | 32. విళంబి | 42. కీలక | 52. కాళయుక్తి |
| 3. శుక్ల | 13. ప్రమాది | 23. విరోధి | 33. వికారి | 43. సౌమ్య | 53. సిద్ధార్థి |
| 4. ప్రమోదూత | 14. విక్రమ | 24. వికృతి | 34. శార్వరి | 44. సాధారణ | 54. రౌద్రి |
| 5. ప్రజోత్పత్తి | 15. వృష | 25. ఖర | 35. ప్లవ | 45. విరోధికృతు | 55. దుర్మతి |
| 6. ఆంగీరస | 16. చిత్రభాను | 26. నందన | 36. శుభకృతు | 46. పరీధావి | 56. దుందుభి |
| 7. శ్రీముఖ | 17. స్వభాను | 27. విజయ | 37. శోభకృతు | 47. ప్రమాదీచ | 57. రుధిరోద్గారి |
| 8. భావ | 18. తారణ | 28. జయ | 38. క్రోధి | 48. ఆనంద | 58. రక్తాక్షి |
| 9. యువ | 19. పార్థివ | 29. మన్మథ | 39. విశ్వావసు | 49. రాక్షస | 59. క్రోధన |
| 10. ధాత | 20. వ్యయ | 30. దుర్ముఖి | 40. పరాభవ | 50. నల | 60. అక్షయ |

# తెలుగు వ్యాకరణము

## 6వ తరగతి

### ద్విగు సమాసం

✤ **ఈ పదాలను పరిశీలించండి**

నవరసాలు  చతుర్వేదములు  షట్చక్రవర్తులు

పంచపాండవులు  దశదిశలు

ఈ పదాలలో మొదటి (పూర్వ) పదం సంఖ్యా వాచకంగా ఉండి, రెండవపదం (పర) నామవాచకంగా ఉంది. వీటికి విగ్రహవాక్యాలు ఇట్లా ఉంటాయి.

| | | |
|---|---|---|
| నవరసాలు | - | తొమ్మిది సంఖ్యగల రసాలు |
| చతుర్వేదములు | - | నాలుగు సంఖ్యగల వేదములు |
| షట్చక్రవర్తులు | - | ఆరు సంఖ్యగల చక్రవర్తులు |
| పంచపాండవులు | - | ఐదు సంఖ్యగల పాండవులు |
| దశదిశలు | - | పది సంఖ్యగల దిక్కులు |
| ఎనిమిది బొమ్మలు | - | ఎనిమిది సంఖ్యగల బొమ్మలు |

మొదటి (పూర్వ) పదం సంఖ్య అయితే తర్వాత (పర)పదం ఆ సంఖ్యను సూచించే నామవాచకం అయి ఉంటుంది.

**పూర్వపదం సంఖ్యావాచకమైతే అది 'ద్విగు సమాసం'.**

### VI భాషను గురించి తెలుసుకుందాం

ధ్వని అనే మాటకు చప్పుడు, శబ్దం అని అర్థం. భాషా విషయంలో మాత్రం ధ్వని అంటే నోటితో పలికేది అని అర్థం.

భాషాధ్వనులకు చెందిన అక్షరపు గుర్తుల పట్టికను 'వర్ణమాల' లేదా 'అక్షరమాల' అని అంటారు.

ఉదా :- 'అ' అనేది ఒక ధ్వనిని తెలిపే గుర్తు. అంటే అక్షరం.

★ అ, ఆ, ఇ, ఈ వంటి వర్ణాలను **అచ్చులు** అంటారు.

★ క, ఖ, గ, ఘ వంటి వర్ణాలను **హల్లులు** అంటారు.

★ అక్షరమాలలో ఎట్లా ఉన్నా 'హల్లు' అనేది పొల్లుగా పలికే ధ్వని. 'మ్', 'అ' అనే ధ్వనులు కలిసి 'మ' అయింది. మొదటిది హల్లు, రెండోది అచ్చు.

★ కొన్ని అక్షరాల్లో రెండేసిగాని, మూడేసిగాని హల్లులు కలిసి ఉండవచ్చు. ఇవి మూడురకాలు.
1. ద్విత్వాక్షరం 2. సంయుక్తాక్షరం 3. సంశ్లేషాక్షరం

✤ 1. **ద్విత్వాక్షరం : ఒక హల్లుకు అదే హల్లుకు చెందిన ఒత్తు చేరితే దాన్ని 'ద్విత్వాక్షరం' అంటారు.**

ఉదా : 'క్క' = క్ + ్క (క్) + అ = క్క - ఇక్కడ కకారం రెండుసార్లు వచ్చింది.

2. **సంయుక్తాక్షరం : ఒక హల్లుకు వేరొక హల్లుకు చెందిన ఒత్తు చేరితే దాన్ని 'సంయుక్తాక్షరం' అంటారు.**

ఉదా :'న్య' = న్ + య్ + అ - ఇక్కడ నకార, యకారాలనే రెండు హల్లులు వచ్చాయి.

3. **సంశ్లేషాక్షరం : ఒక హల్లుకు ఒకటికంటే ఎక్కువ హల్లులకు చెందిన ఒత్తులు చేరితే దాన్ని 'సంశ్లేషాక్షరం' అంటారు.**

ఉదా :క్ష్మి = క్ + ష్ + మ్ + ఇ - ఇక్కడ కకార, షకార, మకారాలనే హల్లులు మూడు కలిశాయి.

# తెలుగు వ్యాకరణము

✤ **వర్గాక్షరాలు :** 'క' నుండి 'మ' వరకు ఉన్న అక్షరాలను ఐదు వర్గాలుగా విభజించారు. అవి

**క-వర్గం** : క – ఖ – గ – ఘ – ఙ
**చ-వర్గం** : చ – ఛ – జ – ఝ – ఞ
**ట-వర్గం** : ట – ఠ – డ – ఢ – ణ
**త-వర్గం** : త – థ – ద – ధ – న
**ప-వర్గం** : ప – ఫ – బ – భ – మ

**తెలుగుభాషలోని వర్ణాలను మూడు విధాలుగా విభజించారు.**

అవి 1. అచ్చులు 2. హల్లులు 3. ఉభయాక్షరాలు

★ **అచ్చులు:**

అ – ఆ – ఇ – ఈ – ఉ – ఊ – ఋ – ౠ – ఎ – ఏ – ఐ – ఒ – ఓ – ఔ

ఈ అచ్చులు హ్రస్వాలు, దీర్ఘాలు అని రెండు విధాలు.

అ) **హ్రస్వాలు: ఒక మాత్రకాలంలో ఉచ్చరించే అచ్చులను 'హ్రస్వాలు' అంటారు.**
అవి: అ – ఇ – ఉ – ఋ – ఎ – ఒ (మాత్ర అంటే కనురెప్ప పాటు కాలం)

ఆ) **దీర్ఘాలు: రెండు మాత్రల కాలంలో ఉచ్చరించే అచ్చులను 'దీర్ఘాలు' అంటారు.**
అవి: ఆ – ఈ – ఊ – ౠ – ఏ – ఐ – ఓ – ఔ

★ **హల్లులు:** క ఖ గ ఘ ఙ
చ ౘ ఛ జ ౙ ఝ ఞ
ట ఠ డ ఢ ణ
త థ ద ధ న
ప ఫ బ భ మ
య ర ల వ
శ ష స హ ళ ఱ

**ఉచ్చారణ విధానాన్ని బట్టి హల్లులను ఈ కింది విభాగాలు చేశారు.**

అ) క, చ, ట, త, ప – పరుషాలు }
ఆ) గ, జ, డ, ద, బ – సరళాలు } **వీటిని అల్పప్రాణాలు అని కూడా అంటారు.**

ఇ) ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ లు **మహాప్రాణాలు, వర్గయుక్కులు అని అంటారు.**

ఈ) ఙ, ఞ, ణ, న, మ – అనునాసికాలు.

ఉ) య, ర, ల, వ – అంతస్థాలు.

ఊ) శ, ష, స, హ – ఊష్మాలు.

**సూచన :** "ఱ" అక్షరాన్ని ఆధునిక వ్యవహార భాషలో ఉపయోగించడం లేదు. దీనికి బదులు ఇప్పుడు 'ర' ను వాడుతున్నారు. అట్లే ౘ, ౙ లు వాడుకలో లేవు, వీటికి బదులుగ చ, జ లను వాడుతున్నారు.

★ **ఉభయాక్షరాలు:** మూడు. అవి సున్న 'ం' (పూర్ణబిందువు), అరసున్న 'ఁ', విసర్గ 'ః'. ఈ మూడింటిని **అచ్చులతోను, హల్లులతోనూ ఉపయోగించడంవల్ల వీటిని 'ఉభయాక్షరాలు' అని వ్యవహరిస్తారు.**

**సూచన :** అరసున్నకు గ్రాంథికభాషలో ప్రాధాన్యమున్నది. విసర్గ సంస్కృతపదాలకు మాత్రమే చేరుతుంది.

# తెలుగు వ్యాకరణము

## లింగములు

★ **కింది వాక్యాలను చదువండి.**

గీత, లత కూరగాయలు తేవడానికి అంగడికి బయలుదేరారు.

ప్రదీప్, సందీప్‌లు వాళ్ళ నాన్నతో కలిసి పట్నం వెళ్ళారు.

పిల్లి ఎలుకను వెంబడించింది.

చెట్టుమీద కోతులు దుంకుతున్నాయి.

పై వాక్యాలలో గీత, లత, ప్రదీప్, సందీప్, నాన్న, పిల్లి, ఎలుక, చెట్టు, కోతులు మొదలైన పదాలను పరిశీలించండి.

గీత, లత – అనేవి స్త్రీలకు చెందిన పదాలు. ఇట్లాంటి పదాలను **స్త్రీలింగ పదాలు** అంటారు.

ప్రదీప్, సందీప్, నాన్న – అనేవి పురుషులకు (మగవారికి) చెందిన పదాలు. ఇట్లాంటి పదాలను **'పుంలింగ పదాలు'** అంటారు.

పిల్లి, ఎలుక, చెట్టు, కోతులు మొదలైన పదాలు పురుషులనుకానీ, స్త్రీలనుకానీ సూచించవు. ఇట్లాంటి పదాలను **నపుంసక లింగ పదాలు** అంటారు.

దీని ప్రకారం

**పురుష వాచక శబ్దాలను పుంలింగాలనీ**
**స్త్రీ వాచక శబ్దాలను స్త్రీలింగాలనీ**
**పై రెండు కానటువంటి (మానవ సంబంధం కాని) వాటిని అనగా వస్తు, పక్షి, జంతు వాచక శబ్దాలను నపుంసకలింగ పదాలని చెప్పవచ్చు.**

## విభక్తి ప్రత్యయాలు

★ **కింది వాక్యాలను గమనించండి.**

అ. తెలంగాణ సంస్కృతికి, ఉనికికి, బతుకమ్మ పండుగ ప్రతీక.

ఆ. హోళి పండుగను మన దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా జరుపుకుంటారు.

ఇ. పీర్లను ఇత్తడితో, వెండితో తయారుచేస్తారు.

ఈ. వాణి పూజ కొరకు పూలను కోసింది.

ఉ. కృత్రిమమైన రంగులు చల్లుకోవడం వల్ల అనారోగ్యం పాలవుతాం.

పై వాక్యాల్లో గీతగీసిన అక్షరాన్ని లేదా పదాన్ని తొలగించి చదువండి.
ఉదా॥ పీర్ల ఇత్తడి వెండి తయారుచేస్తారు.

పై వాక్యంలో పదాలమధ్య సంబంధం సరిగా లేనట్టుగా అనిపిస్తున్నది. 'పీర్ల ఇత్తడి వెండి...' అనే వాక్యం ఉండదు. ఇప్పుడు ను, తో అనే ప్రత్యయాలను ఉపయోగించి చదువండి.

'పీర్లను ఇత్తడితో, వెండితో తయారుచేస్తారు.' ఇట్లా **పదాల మధ్య అర్థసంబంధాన్ని ఏర్పరచడానికి ఉపయోగించే వాటిని 'విభక్తి ప్రత్యయాలు' అంటారు.**

# తెలుగు వ్యాకరణము

## విభక్తి ప్రత్యయాలు

| ప్రత్యయాలు | విభక్తులు |
| --- | --- |
| అ. డు, ము, వు, లు | ప్రథమా విభక్తి |
| ఆ. ని(న్), ను(న్), ల(న్), కూర్చి, గురించి | ద్వితీయా విభక్తి |
| ఇ. చేత(న్), చే(న్), తోడ(న్), తో(న్) | తృతీయా విభక్తి |
| ఈ. కొఱకు(న్), కై (కోసం) | చతుర్థీ విభక్తి |
| ఉ. వలన(న్), కంటె(న్), పట్టి | పంచమీ విభక్తి |
| ఊ. కి(న్), కు(న్), యొక్క, లో(న్), లోపల(న్) | షష్ఠీ విభక్తి |
| ఋ. అందు(న్), న(న్) | సప్తమీ విభక్తి |
| ౠ. ఓ, ఓరి, ఓయి, ఓసి | సంబోధనప్రథమావిభక్తి |

### అవ్యయం

కింది తరగతులలో భాషాభాగాలలోని నామవాచకం, సర్వనామం, క్రియ, విశేషణాల గురించి తెలుసుకున్నారు కదా! ఇప్పుడు 'అవ్యయం' అంటే ఏమిటో తెలుసుకుందాం.

★ **కింది వాక్యాలను చదువండి.**

- ❑ నిదానమే ప్రధానం. అట్లని సోమరితనం పనికిరాదు.
- ❑ మనిషికి వినయం అలంకారం. అయితే అతివినయం పనికిరాదు.
- ❑ ఆహా! ఈ ప్రకృతి దృశ్యం ఎంత బాగుందో!

ఈ వాక్యాల్లో ఉన్న 'అట్లని, అయితే, ఆహా!' మొదలైన పదాలను చూశారుకదా! ఇవి పుంలింగం, స్త్రీలింగం లేదా నపుంసకలింగానికి చెందిన పదాలు కావు. అట్లాగే ఇవి విభక్తులూ కావు. ఏకవచన, బహువచనమనే తేడా కూడా లేదు. ఇట్లాంటి పదాలను **'అవ్యయాలు'** అంటారు.

**లింగ, వచన, విభక్తులు లేని పదాలు అవ్యయాలు**

## VI భాషను గురించి తెలుసుకుందాం

1. కింది పట్టికలోని పదాలను చదివి, పుంలింగ, స్త్రీలింగ, నపుంసకలింగ పదాలను, ఏకవచన-బహువచనాలను, అవ్యయాలను గుర్తించండి.

| | | | | |
|---|---|---|---|---|
| బాలుడు | పుట్ట | బాలురు | ఆమె | పర్వతం |
| ఆహా | సీత | అమ్మో | డబ్బ | ఆటలు |
| అతడు | శభాష్ | మహిళలు | పత్రిక | సుధాకర్ |
| రచయిత్రి | చెట్టు | చంద్రుడు | ఉంగరం | నటి |
| అట్లని | రచనలు | బలరాం | బల్ల | ఆకాశం |

అ. పుంలింగ పదాలు : ............... ............... ............... ...............

ఆ. స్త్రీలింగ పదాలు : ............... ............... ............... ...............

ఇ. నపుంసకలింగ పదాలు : ............... ............... ............... ...............

ఈ. ఏకవచనం : ............... ............... ............... ...............

ఉ. బహువచనం : ............... ............... ............... ...............

ఊ. అవ్యయం : ............... ............... ............... ...............

అ. ఇప్పటికైనా జాగ్రత్తపడుతారని ఆశ.

ఆ. నీళ్ళెంత ఎక్కువగా ఉంటె తామర అంత వృద్ధిచెందుతుంది.

ఇ. అవి ఎక్కడుంటయో తెలియదు.

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

| | | |
|---|---|---|
| పై వాక్యాల్లో ఇప్పటికైనా అనే మాటలో | మొదటిపదం - ఇప్పటికి | రెండవపదం - ఐనా |
| నీళ్ళెంత అనే మాటలో | మొదటిపదం - నీళ్ళు | రెండవపదం - ఎంత |
| ఎక్కడుంటయో అనే మాటలో | మొదటిపదం - ఎక్కడ | రెండవపదం - ఉంటయో |

పై వాటిని ఇట్లా విడదీయవచ్చు.

ఇప్పటికైనా = ఇప్పటికి + ఐనా
నీళ్ళెంత = నీళ్ళు + ఎంత
ఎక్కడుంటయో = ఎక్కడ + ఉంటయో

ఇట్లా రాయడాన్ని **విడదీసి రాయడం** అంటారు.

# తెలుగు వ్యాకరణము

## సమాసం

★ కింది వాక్యాలు చదువండి.

అ. మాకు దేశభక్తి ఉన్నది.
ఆ. సురేశ్ వేసుకున్నది తెల్లచొక్క.
ఇ. లక్ష్మీపతి దయ నాపై ఉన్నది.
ఈ. ఏకలవ్యుడు గురుదక్షిణ ఇచ్చాడు.
ఉ. పావని అంగడికి పోయి కూరగాయలు తెచ్చింది.
ఊ. మాధవునికి పది ఎకరాల పొలం ఉన్నది.

పై వాక్యాల్లో గీతగీసిన పదాల అర్థాలను గమనించండి.

దేశభక్తి - దేశమునందు భక్తి
తెల్లచొక్క - తెల్లనైన చొక్క
లక్ష్మీపతి - లక్ష్మియొక్క పతి
గురుదక్షిణ - గురువుకొరకు దక్షిణ
కూరగాయలు - కూర మరియు కాయ
పది ఎకరాలు - పది సంఖ్యగల ఎకరాలు

పై పదాల్లో వేరువేరు అర్థాలు గల రెండు పదాలు కలిసి ఒకే పదంగా ఏర్పడ్డాయి కదా! ఈ విధంగా **అర్థవంతమైన రెండు పదాలు కలిసి కొత్తపదంగా ఏర్పడటాన్నే సమాసం** అంటారు.

సమాసంలో మొదటి పదాన్ని **'పూర్వపదం'** అని, రెండవ పదాన్ని **'ఉత్తరపదం'** అనీ అంటారు. సమాసంలో ఉండే పదాల, అర్థాల ప్రాధాన్యతను బట్టి సమాసాలకు లక్షణాలు (పేర్లు) ఏర్పడ్డాయి. ఇప్పుడు మనం ఒక సమాసం గురించి తెలుసుకుందాం.

## ద్వంద్వసమాసం

★ కింది వాక్యాన్ని పరిశీలించండి.

**'గురుశిష్యుల బంధం చాలా గొప్పది'.**

ఈ వాక్యంలో గురుశిష్యులు అనే మాటలో రెండు పదాలను సులభంగా గుర్తించవచ్చు. అవి **గురువు, శిష్యుడు** అని. ఇట్లా వివరించి చెప్పడాన్ని విగ్రహవాక్యం అంటారు. ఇందులో గురువు, శిష్యుడు ఇద్దరూ ముఖ్యులే. ఇట్లా

**రెండుకాని అంతకంటే ఎక్కువగాని సమప్రాధాన్యంగల నామవాచకాలు కలిసి ఒకే మాటగా ఏర్పడే సమాసాన్ని ద్వంద్వసమాసం అంటారు.**

# తెలుగు వ్యాకరణము

## కలిపి రాయడం

★ కింది వాటిని పరిశీలించండి.

| | | | |
|---|---|---|---|
| 1. | వారు + ఉండిరి | = | వారుండిరి |
| 2. | ఎవరికి + ఎంత | = | ఎవరికెంత |
| 3. | ఇంక + ఒకరు | = | ఇంకొకరు |

పై ఉదాహరణల్లో రెండేసి పదాలు కలిసి ఒకే పదంగా ఏర్పడటం గమనించారుకదా! ఇట్లా రాయడాన్ని **కలిపిరాయడం** అంటారు. దీనికే **'సంధి'** అని పేరు.

**2. కింది వాక్యాల్లో క్రియలు గుర్తించి పక్కనే రాయండి.**

అ. రాజు ఆసుపత్రికి వెళ్ళాడు. ....................................

ఆ. శ్రావ్య పుస్తకం చదివి నిద్రపోయింది. .............................

ఇ. మధు మైదానంలో పరుగెత్తుతున్నాడు. .............................

ఈ. సంతోష్ భోజనం చేసి సినిమాకు వెళ్ళాడు. ..........................

పై వాక్యాల్లో రెండు క్రియలున్న వాక్యాలు ఏవి? ఆ రెండు క్రియల్లో భేదం గమనించారా?

ఆ. చదివి, నిద్రపోయింది          ఈ. చేసి, వెళ్ళాడు

# తెలుగు వ్యాకరణము

## 7వ తరగతి

❖ కింది వాక్యాలను చూద్దాం.

★ వారు చదువుకోవాలని నేను వేడుకొంటున్నాను.

★ మిమ్ములను నేను ప్రార్థిస్తున్నాను.

★ దయచేసి మీరు రావాలి.

ఈ మూడు వాక్యాల్లో ఒకరిని మరొకరు ప్రార్థిస్తున్నట్లు ఉన్నది. ఇట్లా **ప్రార్థిస్తున్నట్లుగా ఉండే వాక్యం 'ప్రార్థనార్థక వాక్యం'.**

★ నేను ఉన్నత చదువు చదువగలను.

★ నడిచి వెళ్ళగలను.

★ భయం లేకుండా మాట్లాడగలను.

ఈ వాక్యాలు ఒకరి సామర్థ్యాన్ని తెలిపే భావాన్ని కలిగి ఉన్నట్లు కనబడుతున్నాయి. **సామర్థ్యాన్ని తెలియజెప్పే భావం ఉన్న వాక్యం 'సామర్థ్యార్థక వాక్యం'.**

★ అతడు వస్తాడో? రాడో?

★ రేపు వర్షం పడవచ్చు.

★ ఈ రోజు ఎండ కాస్తుందో? లేదో?

ఈ మూడు వాక్యాల్లో పని జరుగుతుందో లేదో అనే సందేహం వ్యక్తం అవుతున్నది.
**పని జరుగుతుందో లేదో అనే 'సందేహం' కలిగేటట్లున్న వాక్యం "సందేహార్థక వాక్యం".**

★ లోపలికి రావచ్చు.
★ కొద్దిసేపు టీవీ చూడవచ్చు.
★ మీరు వెళ్ళవచ్చు.

ఈ వాక్యాలు అనుమతిని ఇస్తున్నట్లుగా ఉన్నాయి. అంటే ఇవి 'అనుమత్యర్థక వాక్యాలు'.
**ఏదైనా ఒక పనిని చేయడానికి అనుమతిని ఇచ్చే అర్థాన్ని సూచించే వాక్యం 'అనుమత్యర్థక వాక్యం'.**

★ ఇతరులను ఎగతాళి చేయవద్దు.
★ నీటిని వృథా చేయవద్దు.
★ ఎక్కువసేపు నిద్రపోవద్దు.

ఈ వాక్యాలు ఆయా పనులను చేయవద్దని చెబుతున్నవి (నిషేధిస్తున్నవి). కనుక ఇవి 'నిషేధార్థక వాక్యాలు'.
**ఒక పనిని చేయవద్దనే (నిషేధించే) అర్థాన్ని సూచించే వాక్యం 'నిషేధార్థక వాక్యం'.**

ప్రతి వాక్యంలోనూ చివర ఉన్న క్రియలు పని పూర్తయిందని తెలుపుతున్నాయి. ఇట్లా పని పూర్తయినట్లు తెలిపే క్రియలను "సమాపక క్రియలు" అంటారు. వాక్యం మధ్యలో ఉన్న క్రియలు పని పూర్తికాలేదని తెలుపుతున్నాయి. పని పూర్తికానట్లు తెలిపే క్రియలను "అసమాపక క్రియలు" అంటారు.

### సంధి

❖ **కింది పదాలను కలిపిన విధానాన్ని పరిశీలించండి.**

నేడు + ఇక్కడ = నేడిక్కడ (డ్ + ఉ) డు + ఇ → డి (డ్ + ఇ)

వారు + ఇచ్చట = వారిచ్చట (ర్ + ఉ) రు + ఇ → రి (ర్ + ఇ)

పై మొదటిపదంలో (నేడు) చివరిఅచ్చు (పూర్వస్వరం) 'ఉ'; రెండవపదం (ఇక్కడ) లో మొదటిఅచ్చు (పరస్వరం) 'ఇ'. 'ఉ' కారానికి 'ఇ' కారం కలిసినప్పుడు 'ఇ' కారమే నిలబడింది. అంటే సంధి జరిగిందన్నమాట. పూర్వస్వరానికి పరస్వరం వచ్చి చేరినప్పుడు పరస్వరమే నిలుస్తుంది. దీనినే 'సంధి' అంటాం.

| |
|---|
| పూర్వ, పర స్వరాలకు పరస్వరం ఏకాదేశమగుట సంధి. (ఏకాదేశమంటే ఒకవర్ణం స్థానంలో మరొక వర్ణం వచ్చిచేరడం.) |

# తెలుగు వ్యాకరణము

## ఉత్వసంధి

❖ **కింది పదాలను గమనించండి.**

అ. రాముడు + అతడు = రాముడతడు = ఉ + అ = అ

ఆ. సోముడు + ఇతడు = సోముడితడు = ఉ + ఇ = ఇ

ఇ. మనము + ఉంటిమి = మనముంటిమి = ఉ + ఉ = ఉ

ఈ. అతడు + ఎక్కడ = అతడెక్కడ = ఉ + ఎ = ఎ

మొదటి పదంలోని చివరి అచ్చు 'ఉ', రెండవ పదంలోని మొదటి అచ్చుతో కలిసినపుడు మొదటి పదంలోని అచ్చు (ఉ) లోపిస్తుంది. రెండో పదంలోని మొదటి అచ్చు అట్లాగే నిలిచి ఉంటుంది. అనగా ఉకారం మీద ఏదైనా అచ్చు వచ్చి చేరితే సంధి తప్పక జరుగుతుంది. దీనినే 'ఉత్వసంధి' అంటాం.

| 'ఉ'కారాన్ని ఉత్తు అంటారు. | ఉత్తునకు అచ్చుపరమైతే సంధి తప్పక జరుగుతుంది. |
|---|---|

**2. కింది పదాలను కలిపి రాయండి.**

అ. ఏమి + అది = ..................................

ఆ. ఎవరికి + ఎంత = ..................................

ఇ. మరి + ఇప్పుడు = ..................................

ఈ. అవి + ఏవి = ..................................

పై పదాలను విడదీసిన క్రమాన్ని, కలిపిన క్రమాన్ని గమనించండి.

మొదటి పదం చివరి అచ్చు "ఇ"కారం. (ఇత్తు). రెండవ పదాల మొదట్లో అన్నీ అచ్చులే వచ్చినవి.

ఈవిధంగా "ఏమి" మొదలైన పదాల 'ఇ'కారానికి (ఇత్తుకు) అచ్చు పరమైనపుడు సంధి జరుగుతుంది.

కొన్నిచోట్ల ఇట్లా సంధికార్యం జరుగదు. ఆ పదాలను చూద్దాం.

ఉదా: ఏమి + అయ్యె = ఏమయ్యె - సంధి జరిగింది.

ఏమి + అయ్యె = ఏమియయ్యె - సంధి జరగక యడాగమం వచ్చింది.

> ఒకసారి సంధి (నిత్యము) జరిగి, మరొకసారి సంధి జరుగక (నిషేధము) పోవడాన్ని వ్యాకరణ పరిభాషలో 'వికల్పము' (వైకల్పికము) అంటారు.

"ఏమి" మొదలైన పదాలకు అచ్చుపరమైతే సంధి వైకల్పికము అని తెలుస్తుందికదా! దీనినే ఇత్వసంధి అంటారు.

> ఏమ్యాదులయందు 'ఇత్తు'నకు అచ్చుపరమైతే సంధి వైకల్పికంగా జరుగుతుంది.

## సవర్ణదీర్ఘసంధి

✤ కింది పదాలను పరిశీలించండి. సంధి జరిగిన విధానం గమనించండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అ. | శివాలయం | = | శివ + ఆలయం | = | అ + ఆ = ఆ |
| ఆ. | మునీంద్రుడు | = | ముని + ఇంద్రుడు | = | ఇ + ఇ = ఈ |
| ఇ. | భానూదయం | = | భాను + ఉదయం | = | ఉ + ఉ = ఊ |
| ఈ. | మాతౄణం | = | మాతృ + ఋణం | = | ఋ + ఋ = ౠ |

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

పై పదాలను విడదీసినపుడు మొదటి (పూర్వ), రెండవ (పర) పదాల్లో ఒకేరకమైన అచ్చులున్నాయికదా! అట్లా ఆ రెండు అచ్చులు కలిసినప్పుడు వాటివాటి దీర్ఘాలు వచ్చాయి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ/ఆ | + | అ/ఆ | = | ఆ | ఇ/ఈ | + | ఇ/ఈ | = | ఈ |
| ఉ/ఊ | + | ఉ/ఊ | = | ఊ | ఋ/ౠ | + | ఋ/ౠ | = | ౠ |

అ, ఇ, ఉ, ఋ లకు అవే అచ్చులు (సవర్ణాలు) వచ్చి చేరినపుడు వాటి దీర్ఘాలు ఏకాదేశంగా వస్తాయి. దీనినే **సవర్ణదీర్ఘసంధి** అంటాం.

| | |
|---|---|
| అ, ఇ, ఉ, ఋ లకు సవర్ణాలు పరమైతే దీర్ఘం ఏకాదేశంగా వస్తుంది. | ఒకేరకమైన అచ్చులను 'సవర్ణాలు' అంటాం. |
| 'ఏకాదేశం' అంటే ఒక వర్ణం స్థానంలో మరొక వర్ణం వచ్చిచేరడం. | |

ఉదా: అ. ఆహా! ఎంత బాగుందో!

ఆ. 'చేతులు కడుక్కో'

ఇ. మన రాష్ట్ర రాజధాని ఏది?

పై వాక్యాలు ఒక్కో భావాన్ని సూచిస్తున్నాయి. అదెట్లాగో చూద్దాం!

ఆహా! ఎంత బాగుందో! ఇది ఆశ్చర్యానికి సంబంధించిన అర్థాన్ని సూచిస్తుంది. కాబట్టి **ఆశ్చర్యాన్ని తెలియజేసేవాక్యం 'ఆశ్చర్యార్థక వాక్యం'.**

ఇక రెండో వాక్యం 'చేతులు కడుక్కో'. ఇది "విధిగా చేయాలి" అనే అర్థాన్ని సూచిస్తుంది. అంటే **చేయాల్సిన పనిని విధిగా చెయ్యాలి అనే అర్థాన్ని సూచించే వాక్యం 'విధ్యర్థక వాక్యం'.**


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20


ఇక మూడో వాక్యం మన రాష్ట్ర రాజధాని ఏది? ఇది ప్రశ్నార్థకాన్ని సూచిస్తుంది. **ప్రశ్నించే విధంగా ఉండే వాక్యమే 'ప్రశ్నార్థక వాక్యం'.**

ప్రశ్నార్థక వాక్యాల చివర ప్రశ్నార్థకం (?), ఆశ్చర్యార్థక వాక్యాల చివర ఆశ్చర్యార్థకం (!) ఉంటుందనే విషయాన్ని గమనించండి. వీటికి ఇవి ప్రత్యేకం. మిగిలిన వాటికి అలా గుర్తులుండవు.

అట్లాగే ఆహా + ఆహా = ఆ (హ్ + ఆ) + ఆహా = ఆహాహా

దీనివల్ల అచ్చుకు ఆమ్రేడితం పరమైతే సంధి జరుగుతుంది. ఇది **'ఆమ్రేడితసంధి'**.

> **"అచ్చునకు ఆమ్రేడితం పరమైతే సంధి తరుచుగానగు."**

## అత్వసంధి

**✷ కింది పదాలను పరిశీలించండి.**

| | | | |
|---|---|---|---|
| అ) | రామయ్య | = | రామ + అయ్య |
| ఆ) | మేనత్త / మేనయత్త | = | మేన + అత్త |
| ఇ) | సెలయేరు | = | సెల + ఏరు |
| ఈ) | ఒకానొక | = | ఒక + ఒక |



> సంధిని విడదీసినప్పుడు ఏర్పడే రెండు పదాలలో మొదటి పదాన్ని 'పూర్వపదం', రెండవ పదాన్ని 'పరపదం' అని అంటారు.

పూర్వపదం చివర ఉన్న అచ్చు ఏది?

పరపదం మొదట ఉన్న అచ్చు ఏది?

పూర్వపదం చివరి అచ్చుకు పరపదం మొదటి అచ్చు కలిస్తే ఏం ఏర్పడింది?

పై ఉదాహరణలు చూసినప్పుడు మొదటి పదం చివరన 'అ' అచ్చు ఉంటుంది. రెండవ పదం మొదట అ, ఏ, ఒ మొదలైన అచ్చులు ఉన్నాయి. సంధి జరిగినప్పుడు మొదటి పదం చివరి అచ్చు 'అ' లోపించి రెండో పదం మొదటి అచ్చు వచ్చి చేరితే కింది విధంగా ఉంటాయి.

(i) రామయ్య → లాంటి పదాల్లో సంధి ఎప్పుడూ అవుతుంది. (నిత్యం)

(ii) మేనత్త, మేనయత్త → లాంటి పదాల్లో సంధి జరగవచ్చు, జరుగకపోవచ్చు. (వైకల్పికం)

(iii) సెలయేరు → లాంటి పదాలు 'సెలేరు' లాగా మారకుండా 'సెలయేరు' లాగానే ఉంటాయి. (నిషేధం)

(iv) ఒకానొక → లాంటి పదాలు 'ఒకొక'లాగా మారకుండా మరోరూపంలోకి అంటే 'ఒకానొక'లాగా మారుతాయి. (అన్యకార్యం)

(మొదటి పదం చివరి అచ్చు పూర్వ స్వరం. రెండోపదం మొదటి అచ్చు పరస్వరం.)

'అ' కు అచ్చులు (అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ) పరమైతే ఏర్పడే సంధి **'అత్వసంధి'**.

**అత్తు (అత్తు అంటే హ్రస్వమైన 'అ') నకు అచ్చు పరమైనప్పుడు సంధి బహుళముగానగు.**

**3. కింది పదాలను కలిపి రాయండి. ఏం జరిగిందో చెప్పండి.**

ఉదా : తగిన + అంత = తగినంత

అ) చాలిన + అంత = ______________

ఆ) సీత + అమ్మ = ______________

ఇ) అక్కడ + ఇక్కడ = ______________

**బహుళం :**

సంధి నిత్యంగా, వైకల్పికంగా, నిషేధంగా, అన్యకార్యంగా జరుగడాన్ని 'బహుళం' అంటారు.

## గుణసంధి

**2. కింది పదాలను విడదీయండి.**

| | | | |
|---|---|---|---|
| **ఉదా:** రాజేంద్రుడు | = | రాజ + ఇంద్రుడు | ( అ + ఇ = ఏ ) |
| అ) గజేంద్రుడు | = | ________ + ________ | (        ) |
| **ఉదా:** పరమేశ్వరుడు | = | పరమ + ఈశ్వరుడు | ( అ + ఈ = ఏ ) |
| ఆ) సర్వేశ్వరుడు | = | ________ + ________ | (        ) |
| **ఉదా:** వసంతోత్సవం | = | వసంత + ఉత్సవం | ( అ + ఉ = ఓ ) |
| ఇ) గంగోదకం | = | ________ + ________ | (        ) |
| **ఉదా:** దేవర్షి | = | దేవ + ఋషి | ( అ + ఋ = అర్ ) |
| ఈ) మహర్షి | = | ________ + ________ | (        ) |

పై పదాలను గమనించండి. వాటిని మూడు రకాలుగా విడదీయటం జరిగింది. మూడు సందర్భాల్లోను పూర్వస్వరం 'అకారం' ఉన్నది. పరస్వరం స్థానంలో ఇ, ఈ, ఉ, ఋ లు ఉన్నాయి.



- 'అ' కారానికి 'ఇ/ఈ' – పరమైనప్పుడు 'ఏ' ( ే )
- 'అ' కారానికి 'ఉ' – పరమైనప్పుడు 'ఓ' ( ో )
- 'అ' కారానికి 'ఋ' – పరమైనప్పుడు 'అర్'

అకారము అంటే 'అ' లేదా 'ఆ'.

ఏ, ఓ, అర్ లను గుణాలు అంటారు.

'అ' కారం స్థానంలో ఏ, ఓ, అర్ లు ఆదేశంగా వచ్చాయి. ఇట్లా ఏర్పడిన సంధిని **గుణసంధి** అంటారు.

**'అ' కారానికి ఇ, ఉ, ఋ లు పరమైనప్పుడు క్రమంగా ఏ, ఓ, అర్ లు ఆదేశంగా వస్తాయి.**

## సంశ్లిష్ట వాక్యం

✷ **కింది వాక్యాలు చదువండి. కలిపి రాసిన విధానం పరిశీలించండి.**

ఉదా: గీత బజారుకు వెళ్ళింది. గీత కూరగాయలు కొన్నది.

గీత బజారుకు వెళ్ళి, కూరగాయలు కొన్నది.

2. **కింది వాక్యాలను కలిపి రాయండి.**

అ) విమల వంట చేస్తుంది. విమల పాటలు వింటుంది.

______________________________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

ఆ) అమ్మ నిద్ర లేచింది. అమ్మ ముఖం కడుక్కుంది.

______________________________

ఇ) రవి ఊరికి వెళ్ళాడు. రవి మామిడి పండ్లు తెచ్చాడు.

______________________________

పై వాక్యాలను కలిపి రాసినప్పుడు ఏం జరిగిందో చెప్పండి.

మొదటి వాక్యంలోని సమాపక క్రియ అసమాపక క్రియగా మారింది. కర్త పునరుక్తం కాలేదు.

ఇట్లా రెండు లేక మూడు వాక్యాలు కలిపి రాసేటప్పుడు చివరి వాక్యంలోని సమాపక క్రియ అలాగే ఉంటుంది. ముందు వాక్యాల్లోని సమాపక క్రియలు, అసమాపక క్రియలుగా మారుతాయి. కర్త పునరుక్తం కాదు. దీనినే **'సంశ్లిష్ట వాక్యం'** అంటారు.

## సంయుక్త వాక్యం

✷ **కింది వాక్యాలు చదువండి. కలిపి రాసిన విధానం పరిశీలించండి.**

ఉదా: రైలు వచ్చింది. చుట్టాలు రాలేదు.

రైలు వచ్చింది కానీ చుట్టాలు రాలేదు.

4. **కింది వాక్యాలను కలిపి రాయండి.**

అ) వర్షాలు కురిసాయి. పంటలు బాగా పండాయి.

______________________________

ఆ) అతనికి కనిపించదు. అతడు చదువలేడు.

______________________________

పై వాక్యాలను కలిపి రాసినప్పుడు ఏం జరిగిందో చెప్పండి.

పై వాక్యాలను కలిపి రాసేటప్పుడు క్రియలలో మార్పురాలేదు. వాక్యాలమధ్య కొన్ని అనుసంధాన పదాలు వచ్చాయి. ఇట్లా రెండు వాక్యాలను కలిపి రాసేటప్పుడు క్రియలలో మార్పు లేకుండా మధ్యలో అనుసంధాన పదాలు రాస్తే అవి **'సంయుక్త వాక్యాలు'** అవుతాయి. అనుసంధాన పదాలు అంటే **కావున, కానీ, మరియు, అందువల్ల** మొదలైనవి.

* సంయుక్తవాక్యంగా మారేటప్పుడు వాక్యాల్లో వచ్చే మరికొన్ని మార్పులు ఎట్లా ఉంటాయో గమనించండి.

అ) వనజ చురుకైనది. వనజ అందమైనది.
వనజ చురుకైనది, అందమైనది. రెండు నామ పదాల్లో ఒకటి లోపించడం.



ఆ) దివ్య అక్క, శైలజ చెల్లెలు.
దివ్య, శైలజ అక్కాచెల్లెళ్ళు – రెండు నామపదాలు ఒకేచోట చేరి చివర బహువచనం చేరడం.

ఇ) రామయ్య వ్యవసాయదారుడా? రామయ్య ఉద్యోగస్తుడా?
రామయ్య వ్యవసాయదారుడా? ఉద్యోగస్తుడా? – రెండు నామవాచకాలలో ఒకటి లోపించడం.

ఈ) ఆయన డాక్టరా? ఆయన ప్రొఫెసరా?
ఆయన డాక్టరా, ప్రొఫెసరా? – రెండు సర్వనామాలలో ఒకటి లోపించటం.

# తెలుగు వ్యాకరణము

## ఛందస్సు – లఘువు, గురువు

✷ కింది వానిని చదివి తెలుసుకోండి.

పద్యాలలో, గేయాలలో ఉండే మాత్రలు, గురు లఘువులు, గణాలు, యతులు, ప్రాసలు మొదలైన వాటిని గురించి తెలియజెప్పేది ఛందస్సు.

అ) 'లఘువు' – ఏకమాత్ర కాలంలో ఉచ్చరించేది. దీనిని 'ల' అక్షరంతో సూచిస్తారు. దీని గుర్తు " I " (నిలువుగీత). లఘువులను ఎట్లా గుర్తించాలో చూద్దాం.

(1) దీర్ఘాక్షరాలు కానివి. ( హ్రస్వాక్షరాలు )

I I I I I I I I I
ఉదా: అ – ఇ – ఎ – ఒ – క – బ – ర – కృ – క్ష

(2) దీర్ఘంలేని ద్విత్వాక్షరాలు.

I I I I I I
ఉదా:– క్క, చ్చ, మ్మ, ర్ర, ల్ల, త్త

(3) దీర్ఘంలేని సంయుక్తాక్షరాలు

I I I I I
ఉదా:– క్ష, ష్మ, మ్య, ట్న, త్య

ఆ) 'గురువు' – రెండు మాత్రల కాలంలో ఉచ్చరించేది. దీనిని 'గ' అనే అక్షరంతో సూచిస్తారు. దీని గుర్తు " U ". గురువులను ఎట్లా గుర్తించాలో చూద్దాం.

(1) దీర్ఘాక్షరాలు

U U U U U U U U U U U
ఉదా:– ఆ, ఈ, ఊ, ఏ, ఓ, ఐ, ఔ, కా, రీ, తే, దే

(2) ఐ, ఔ లతో కూడిన హల్లులు.

U U U U U U U U
ఉదా:– కై, రై, గై, పై, రౌ, నౌ, తౌ, గౌ

(3) సున్నతో కూడిన అక్షరాలు.

U U U U U U
ఉదా:– అం, చం, ఇం, కం, మం, సం

(4) విసర్గతో కూడిన అక్షరాలు

U U U U U
ఉదా:– కః, మః, యః, వః, శః

(5) పొల్లు హల్లుతో కూడిన అక్షరాలు.

U U U U
ఉదా:– కన్, విన్, దుర్, విద్,

(6) ద్విత్వాక్షరాలకు ముందున్న అక్షరాలు.

UI UI UI U I
ఉదా:– అక్క, కర్ర, చిన్న, బొమ్మ

(7) సంయుక్తాక్షరాలకు ముందున్న అక్షరాలు.

UI UI U I UI
ఉదా:– పద్య, రిక్త, బొట్ల, దివ్య

## గణాలు

గణం అంటే మాత్రల సముదాయం. అంటే గురు లఘువుల సమూహం. ఈ గణాలలో ఏక అక్షర (ఒకే అక్షరం) గణాలు, రెండు అక్షరాల గణాలు, మూడు అక్షరాల గణాలు ఉంటాయి.

- ఏక (ఒకే) అక్షర గణాలు. ఆ ఒకే అక్షరం లఘువు అయితే 'I' అనీ, గురువు అయితే 'U' అనీ గుర్తు ఉంటుంది.

| | | |
|---|---|---|
| I<br>మొ | I | ల |
| U<br>కే | U | గ |

- రెండు అక్షరాల గణాలు.

| | | |
|---|---|---|
| IU<br>వదే | I U | లగము లేదా 'వ' గణము |
| I I<br>మది | II | లలము లేదా 'లా' |
| U I<br>అందు | UI | గలము లేదా 'హ' గణము |
| U U<br>దోషం | U U | గగము లేదా 'గా' |

- మూడు అక్షరాల గణములు.

| | | |
|---|---|---|
| U I I<br>పెంపున | UII | 'భ' గణము |
| I U I<br>వినీత | IUI | 'జ' గణము |
| I I U<br>సతతా | IIU | 'స' గణము |
| U U U<br>ఆహారం | U U U | 'మ' గణము |
| I U U<br>సమాజం | IUU | 'య' గణము |
| U I U<br>మార్గముల్ | UIU | 'ర' గణము |
| U U I<br>పద్యాలు | UUI | 'త' గణము |
| I I I<br>చదువు | III | 'న' గణము |

# తెలుగు వ్యాకరణము

**తత్పురుష సమాసం**

✤ కింది వాక్యం చదువండి.

'రాజభటుడు వచ్చాడు.'

పై వాక్యంలో వచ్చిన వాడు రాజా? భటుడా? అని చూస్తే భటుడే వచ్చాడని అర్థం వస్తుంది. అయితే ఆ భటుడు రాజుకు చెందిన వాడని చెప్పడానికి 'రాజు యొక్క భటుడు' అంటాం. ఇట్లా చెప్పడాన్ని విగ్రహవాక్యం అంటాం. విగ్రహవాక్యం చెప్పేటప్పుడు ఇక్కడ షష్ఠీ విభక్తి ప్రత్యయమైన "యొక్క" వాడినాం.



తిండి గింజలు – తిండి 'కొరకు' గింజలు

పాపభీతి – పాపం 'వల్ల' భీతి

పై రెండు వాక్యాలను కూడ గమనిస్తే రెండు పదాల మధ్య విభక్తి ప్రత్యయాలు వాడినాం. పై విగ్రహ వాక్యాలు చూస్తే ఉత్తర పదాలైన భటుడు, గింజలు, భీతికి ప్రాధాన్యత ఇవ్వబడింది. ఇట్లా **ఉత్తరపద ప్రాధాన్యతను తెలిపేది తత్పురుష సమాసం.**

సమాసంలో ఉండే రెండు పదాలలో మొదటి పదం పూర్వపదం, రెండవ పదం ఉత్తరపదం.

పూర్వపదం చివర ఉండే విభక్తిని బట్టి వాటిని ఆయా విభక్తులకు చెందిన తత్పురుష సమాసాలుగా గుర్తించవచ్చు.

# తెలుగు వ్యాకరణము

కింది పట్టికను చూడండి. చదువండి.

| తత్పురుష సమాసం రకాలు | విభక్తులు | ఉదాహరణ |
|---|---|---|
| ప్రథమా తత్పురుషం | డు, ము, వు, లు | మధ్యాహ్నము – అహ్నాము యొక్క మధ్య భాగం (సమాసంలోని మొదటి పదం ప్రథమావిభక్తిలో ఉన్నది కనుక ప్రథమా తత్పురుషం) |
| ద్వితీయా తత్పురుషం | ని, ను, ల, కూర్చి, గురించి | జలధరం – జలమును ధరించినది |
| తృతీయా తత్పురుషం | చేత, చే, తోడ, తో | బుద్ధిహీనుడు – బుద్ధి చేత హీనుడు |
| చతుర్థీ తత్పురుషం | కొరకు, కై | దూడగడ్డి – దూడకొరకు గడ్డి |
| పంచమీ తత్పురుషం | వలన (వల్ల), కంటె, పట్టి | దొంగభయం – దొంగవలన భయం |
| షష్ఠీ తత్పురుషం | కి, కు, యొక్క, లో, లోపల | రామబాణం – రాముని యొక్క బాణం |
| సప్తమీ తత్పురుషం | అందు, న | దేశభక్తి – దేశమునందు భక్తి |

**కింది వానిని చదువండి.**

అసత్యం – సత్యం కానిది

అధర్మం – ధర్మం కానిది

అన్యాయం – న్యాయం కానిది

ఇట్లా వ్యతిరేకార్థం తెలిపితే అది **నఞ్ తత్పురుషం** (నఞ్ అంటే వ్యతిరేకార్థం).

# తెలుగు వ్యాకరణము

## అలంకారం

✷ **కింది దానిని చదువండి.**

ఇల్లు, మనిషి, పెళ్ళి మంటపం, ఫంక్షన్‌హాలు, వాహనం ఏదైనాసరే అందంగా కనిపించాలంటే వివిధ రకాలుగా అలంకరణ చేస్తాం. అట్లానే రచనలు ఆకర్షణీయంగా ఉండడానికి అలంకారాలు ఉపయోగిస్తారు.

ఇది మనబడి

అక్షరాల గుడి

సరస్వతీ దేవి ఒడి

మనకు నేర్పును నడవడి

**ఆలోచించండి – చెప్పండి**

1) ఈ కవిత చదువుతుంటే ఎట్లా అనిపించింది?

2) ఎందుకని వినసొంపుగా ఉన్నది?

3) దీనిలో ఎక్కువసార్లు వచ్చిన అక్షరం ఏది?

పై కవితలో 'డి' అనే అక్షరం అనేకసార్లు రావడం వల్ల కవిత అందంగా, వినసొంపుగా ఉన్నది కదా! ఈ విధంగా వాక్యానికి ఏర్పడ్డ అందమే అలంకారం. ఆ అందం శబ్దం వల్ల వచ్చింది కాబట్టి శబ్దాలంకారం. అర్థం వల్ల అందం కలిగితే అర్థాలంకారం అవుతుంది. ఇప్పుడు ఒక శబ్దాలంకారం గురించి తెలుసుకుందాం.

## వృత్త్యనుప్రాసాలంకారం

✷ **కింది వాక్యాలు పరిశీలించండి.**

అ) గడ గడ వడకుచు తడబడి జారిపడెను.

ఆ) రత్తమ్మ అత్తమ్మ కోసం కొత్త దుత్తలో పాలు తెచ్చింది.

పై రెండు వాక్యాల్లో ఎక్కువసార్లు వచ్చిన హల్లు ఏది?

పై వాక్యాల్లో వరుసగా 'ద', 'త్త' అనే అక్షరాలు అనేకసార్లు వచ్చాయి కదా! ఇట్లా ఒకే హల్లు అనేకసార్లు రావడాన్ని **'వృత్త్యను ప్రాస'** అలంకారం అంటారు.

# తెలుగు వ్యాకరణము

## ఆమ్రేడిత సంధి

✷ కింది వాటిని చదువండి.

ఔరౌర! ఎంత గొప్పపని చేశావు.

ఆహాహా! ఎంతో ఆనందం కలిగించావు.

పై వాక్యాల్లో గీత గీసిన పదాలను విడదీసి రాస్తే

ఔరౌర = ఔర + ఔర

ఆహాహా = ఆహా + ఆహా – అవుతున్నాయి కదా!

ఇక్కడ ఒకే పదం రెండుసార్లు వచ్చింది. అట్లా వచ్చినప్పుడు రెండోసారి వచ్చిన పదాన్ని **'ఆమ్రేడితం'** అంటారు.

పై పదాలను గమనిస్తే…

ఔర = ఔర్ + అ

ఆహా = ఆహ్ + ఆ

ఆ పదాల చివర అచ్చులు కనబడుతున్నాయి. వాటికి ఆమ్రేడితం వచ్చి చేరితే ఏమవుతుందో చూద్దాం.

ఔర + ఔర = ఔరౌర

ఔ (ర్+ అ) = ఔర అని ఉండగా అకారం లోపించి ఔర్ + ఔర అని ఉంటుంది. ఆమ్రేడిత పదంలోని 'ఔ' వచ్చి చేరి 'ఔరౌర' అని అయింది.

అట్లాగే ఆహా + ఆహా = ఆ (హ్ + ఆ) + ఆహా = ఆహాహా

దీనివల్ల అచ్చుకు ఆమ్రేడితం పరమైతే సంధి జరుగుతుంది. ఇది **'ఆమ్రేడితసంధి'**.

**"అచ్చునకు ఆమ్రేడితం పరమైతే సంధి తరుచుగానగు."**

## ద్విరుక్తటకార సంధి

✷ ఈ కింది పదాలను చదువండి.

అ) పగలు + పగలు = పట్టపగలు

ఆ) చివర + చివర = చిట్టచివర

పై పదాలు కలిపినప్పుడు ఏం జరిగిందో చెప్పండి.

పగలు + పగలు = పట్టపగలు అవుతోంది. అంటే మొదటి పదంలోని పగలులో 'ప' తర్వాత ఉన్న 'గలు' పోయి దానికి బదులుగా 'ట్ట' వచ్చింది. అప్పుడు పట్టపగలు అయింది. అట్లనే 'చిట్టచివర' పదం కూడ.

మరికొన్ని ఉదాహరణలు చూద్దాం.

అ) నడుమ + నడుమ = నట్టనడుమ

ఆ) కొన + కొన = కొట్టకొన

ఇ) కడ + కడ = కట్టకడ

**ద్విరుక్తటకారమనగా 'ట్ట' (ద్విత్వము)**

'ఆమ్రేడితం' పరంగా ఉంటే నడుమ, కొన, కడ మొదలైన శబ్దాలలో మొదటి అచ్చు మీద అన్ని అక్షరాలు పోయి వాటి స్థానంలో 'ట్ట' వస్తుందని చూశాం కదా!

**ఆమ్రేడితం పరమైతే కడాదుల తొలి అచ్చుమీది అన్ని అక్షరాలకు ద్విరుక్తటకారం వస్తుంది.**

# తెలుగు వ్యాకరణము

## ఉపమాలంకారం

✷ **కింది వాక్యాలను చదువండి. తేడా చెప్పండి.**

ఆమె ముఖం అందంగా ఉన్నది.

ఆమె ముఖం చంద్రబింబం వలె అందంగా ఉన్నది.

పై వాక్యాల్లోని తేడాను చూస్తే 'ఆమె ముఖం అందంగా ఉన్నది' అనే దానికి బదులు 'ఆమె ముఖం చంద్రబింబం వలె అందంగా ఉన్నది' అనే వాక్యం బాగా ఆకట్టుకుంటుంది కదా! ఇట్లా ఆకట్టుకునేటట్లు చెప్పడానికి చంద్రబింబం అనే పోలికను తీసుకున్నాం. ఇట్లా చక్కని పోలికతో చెప్పడాన్నే **'ఉపమాలంకారం'** అంటాం. పై వాక్యాన్నిబట్టి చూస్తే ఉపమాలంకారంలో నాలుగు అంశాలను గమనించవచ్చు. అవి :



1) **ఉపమేయం** - దేనిని లేక ఎవరిని పోలుస్తున్నామో తెలిపేది. (ఆమె ముఖం - ఉపమేయం)

2) **ఉపమానం** - దేనితో లేక ఎవరితో పోలుస్తున్నామో తెలిపేది. (చంద్రబింబం - ఉపమానం).

3) **సమానధర్మం** - ఉపమేయ, ఉపమానాల్లో ఉండే ఒకే విధమైన ధర్మం. (అందంగా ఉండడం - సమానధర్మం).

4) **ఉపమావాచకం** - పోలికను తెలిపే పదం. (వలె - ఉపమావాచకం)

**ఉపమాన, ఉపమేయాలకు చక్కని పోలిక చెప్పడమే ఉపమాలంకారం.**

# తెలుగు వ్యాకరణము

## ఉత్ప్రేక్ష

✷ కింది వాక్యం చదువండి.

'ఈ మేఘాలు గున్నఏనుగులా! అన్నట్లు ఉన్నాయి.'

దేన్ని దేనితో పోల్చారు?

పై వాక్యంలో కనిపిస్తున్న పోలిక ఊహించి చెప్పబడింది. పై వాక్యంలో

ఉపమేయం : మేఘాలు

ఉపమానం : గున్న ఏనుగులు



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

అంటే మేఘాలను ఏనుగు పిల్లలవలె ఊహిస్తున్నామన్నమాట –

దీనిని బట్టి పోలికను ఊహించి చెబితే అది **'ఉత్ప్రేక్ష'** అలంకారం.

## ఉత్పలమాల

✷ **ఛందస్సులో గణవిభజన తెలుసుకున్నారు కదా! ఇప్పుడు గణాల ఆధారంగా పద్య లక్షణాలను తెలుసుకుందాం.**

| భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| లెక్కకు | రానికో | రికల | రీతుల | లోబడి | మానవుం | డిటుల్ |

| భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| యుక్కిరి | బిక్కిరై | తిరుగు | చుండును | గానివి | శిష్టమా | ర్గముల్ |

- పై పాదాల్లో భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలున్నాయి.
- మొదటి అక్షరానికి లె (ఎ) – రీ (ఈ), యు (ఉ) – చుం (ఉ); 10వ అక్షరాలకు యతి చెల్లింది.
- పై పాదాలలో ప్రాసగా క్క–క్కి– అనే హల్లు వచ్చింది.
- పై పాదాల్లో 20 అక్షరాలున్నాయి.
- పై పద్య పాదాలు 'ఉత్పలమాల' వృత్త పద్యానివి.

> ◆ నాలుగు పాదాల్లో ఒకే రకమైన గణాలు ఒకే వరుసలో ఉండే పద్యాన్ని 'వృత్త పద్యం' అంటారు.

> ◆ పద్య పాదాల్లో మొదటి అక్షరాన్ని 'యతి' అంటారు. ఈ యతి అక్షరానికి అదే అక్షరంగానీ, వర్ణమైత్రి కలిగిన మరో అక్షరంగానీ అదే పాదంలో నియమిత స్థానంలో రావడాన్ని 'యతి నియమం' అంటారు.

> ◆ పద్య పాదాలలో రెండవ అక్షరానికి 'ప్రాస' అని పేరు. పద్యపాదాల్లో రెండో అక్షరంగా ఒకే హల్లు రావడాన్ని 'ప్రాస నియమం' అంటారు.

పై ఉదాహరణ ననుసరించి 'ఉత్పలమాల' పద్య లక్షణాలను ఈ విధంగా పేర్కొనవచ్చు.

**ఉత్పలమాల**

1) ఇది వృత్త పద్యం.
2) పద్యంలో నాలుగు పాదాలుంటాయి.
3) ప్రతి పాదంలో వరుసగా భ-ర-న-భ-భ-ర-వ అనే గణాలు వస్తాయి.
4) ప్రతి పాదంలో 10వ అక్షరం యతి స్థానం.
5) ప్రాస నియమం వుంటుంది.
6) ప్రతి పాదంలోను 20 అక్షరాలుంటాయి.

## చంపకమాల

✷ ఈ కింది పద్య పాదాలను పరిశీలించండి.

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| అనిన | ననుగ్ర | హించితి | మహావి | హాగోత్త | మయుంచు | సంతసం |

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| ఋనశి | ఖితత్ క్ష | ణంబయు | సిప్పుత్రి | కనాత్మ | శరీర | కర్తనం |

పై పద్యపాదాలలోని గణాలను పరిశీలిస్తే

ప్రతి పాదంలోను న-జ-భ-జ-జ-జ-ర అనే గణాలు ఉన్నాయని తెలుస్తున్నది. ఇట్లా ప్రతి పాదంలోను పై గణాలు రావడం చంపకమాల పద్యలక్షణం. పై పద్యపాదాల్లో 'అ'కు 'హ'తో, 'ఋ' కు 'పు'తో యతిమైత్రి చెల్లింది. ప్రాసగా ని-న అనే హల్లులు ఉన్నవి. పై పాదాల్లో 21 అక్షరాలున్నాయి.



**చంపకమాల**

1) ఇది వృత్తపద్యం.
2) పద్యంలో నాలుగుపాదాలుంటాయి.
3) ప్రతి పాదంలో వరుసగా న-జ-భ-జ-జ-జ-ర అనే గణాలు వస్తాయి.
4) ప్రతి పాదంలో 11వ అక్షరం యతిస్థానం.
5) ప్రాస నియమం వుంటుంది.
6) ప్రతి పాదంలోను 21 అక్షరాలుంటాయి.

# తెలుగు వ్యాకరణము

## 9వ తరగతి

**కర్మధారయ సమాసం**

✷ కింది సమాసపదాలను, విగ్రహవాక్యాలను పరిశీలించండి.

అ) ఉదగ్రతేజం – ఉదగ్రమైనతేజం

ఆ) తొల్లిటిరాజులు – తొలివారలైన రాజులు

- పై వాటిని పరిశీలిస్తే
- సమాసపదాల్లోని పూర్వపదాలు వరుసగా 'ఉదగ్ర, తొల్లిటి' అని ఉన్నాయి. ఇవి విశేషణాలు. అనగా గుణాలను తెలిపేవి.
- ఉత్తరపదాలు పరిశీలిస్తే వరుసగా 'తేజం, రాజులు' అని ఉన్నాయి, ఇవి నామవాచకాలు. అనగా విశేష్యాలు.



అంటే విశేషణ విశేష్యాల (నామవాచకాల)తో ఏర్పడిన పదాలు. ఇట్లాంటి వాటిని కర్మధారయాలని అంటారు. ఆ సమాసం కర్మధారయసమాసం. కాగా అందులో

- విశేషణం పూర్వపదంగా ఉండి ఉత్తరపదం నామవాచకంగా ఉంటే అది **విశేషణ పూర్వపదకర్మధారయ సమాసం** అని గుర్తించాలి.

✷ కింది సమాసపదాలను, విగ్రహవాక్యాలను పరిశీలించండి.

అ) తమ్ముకుర్రలు – కుర్రలైన తమ్ములు

ఆ) కార్మికవృద్ధులు – వృద్ధులైన కార్మికులు

విశేషణం ఉత్తరపదంగా ఉండే కర్మధారయ సమాసం విశేషణ ఉత్తరపద కర్మధారయ సమాసం.

పై సమాస పదాలను పరిశీలిస్తే

విశేషణ పదాలైన 'కుర్రలు, వృద్ధులు' అనేవి ఉత్తరపదాలుగా ఉన్నాయి. తమ్ములు, కార్మికులు సోదరులు అనే నామవాచకాలు పూర్వపదాలుగా ఉన్నాయి.

అంటే... విశేషణం ఉత్తరపదంగా ఉండి నామవాచకం పూర్వపదంగా ఉంటే అది విశేషణ ఉత్తరపద కర్మధారయ సమాసం అని గుర్తించాలి.

# తెలుగు వ్యాకరణము

## అంత్యానుప్రాస

✷ కింది వాక్యాలు పరిశీలించండి, ప్రత్యేకతను గుర్తించండి.

.....గొడ్ల డొక్కలు గుంజినా

.....వాన పాములు ఎండినా

.....గుడిసెకు విసిరి పోతివా

.....నడుం చుట్టుక పోతివా



.....ఎన్నడొస్తవు లేబరీ;

.....పాలమూరి జాలరీ !

పై పాదాల చివర అక్షరాలు పునరుక్తమైనాయని గమనించారు గదా! అక్షరాలు పునరుక్తమవడాన్ని 'అంత్యాను ప్రాస' అంటారు.

పదాల, పాదాల, వాక్యాల చరణాల చివరలో అక్షరాలు పునరుక్తమైతే అది అంత్యానుప్రాసాలంకారం.

## సంభావన పూర్వపద కర్మధారయ సమాసం

✷ ఈ కింది వాక్యాలలో గీతగీసిన సమాస పదాలను పరిశీలించండి.

<u>భద్రాచలం</u> ఒక పుణ్యక్షేత్రం.

[పై సమాసపదంలో భద్ర, అచలం అనే రెండు పదాలున్నాయి కదా!

అచలం అంటే కొండ (నామవాచకం)

భద్ర అనేది పేరు (సంజ్ఞ)]

- సంజ్ఞనే సంభావన అని అంటారు.

ఈ విధంగా పూర్వపదం(మొదటి పదం)లో సంభావన ఉన్నట్లయితే ఆ సమాసపదాన్ని 'సంభావన పూర్వపద కర్మధారయ' సమాసమని అంటారు.

# తెలుగు వ్యాకరణము

## రూపక సమాసం

✷ **కింద గీతగీసిన సమాస పదాన్ని పరిశీలించండి.**

ధనాలన్నింటిలో శ్రేష్ఠమైనది విద్యాధనం.

పై గీతగీసిన పదములో విద్యకు ధనానికి భేదం చెప్పలేదు.

విద్య అనెడు ధనం అని దీని అర్థం.

ధనం (ఉపమానం)

విద్య (ఉపమేయం)

- **కింద గీతగీసిన సమాసపదాల్లోని ఉపమాన, ఉపమేయాలను గుర్తించండి.**

  దయాభరణము ను ధరించినవాడు భగవంతుడు.

  పేదలపై కృపారసము కల్గియుండాలి.

- ఈ విధంగా ఉపమానం యొక్క ధర్మాన్ని ఉపమేయంపై ఆరోపించడాన్ని **రూపక సమాసం** అని లేదా **అవధారణ పూర్వపద కర్మధారయ సమాసమ**ని అంటారు.

## ♦ కర్తరి, కర్మణి వాక్యాలు

**కింది వాక్యాలు పరిశీలించండి.**

1) ఆళ్వారుస్వామి 'చిన్నప్పుడే' అనే కథ రాశాడు. (కర్తరి)

2) 'చిన్నప్పుడే' అనే కథ ఆళ్వారుస్వామిచే రచింపబడింది. (కర్మణి)

పైరెండింటిలో మొదటివాక్యం కర్తరి వాక్యం. భావం సూటిగా ఉంది కదా! అది కర్త ప్రధానంగా కలిగిన వాక్యం. అంటే క్రియ (రాశాడు) కర్త (ఆళ్వారుస్వామి)ను సూచిస్తున్నది. ఇటువంటి వాక్యాలను కర్తరి వాక్యాలంటారు.

రెండవ వాక్యం కర్మణి వాక్యం. ఇది కర్మను ప్రధానంగా కలిగిన వాక్యం. అంటే క్రియ (రాయబడింది) కర్మ (చిన్నప్పుడే అనే కథ)ను సూచిస్తున్నది. ఈ వాక్యంలో రెండు మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. (1) 'బడు' అనే ధాతువు చేరడం; (2) 'చే' అనే విభక్తి చేరడం.

| | | |
|---|---|---|
| **కర్తరి వాక్యం** | : | కర్త ప్రధానంగా రూపొందుతుంది. |
| **కర్మణి వాక్యం** | : | కర్మ ప్రధానంగా రూపొందుతుంది. క్రియమీద 'బడు' ధాతువు, కర్తమీద 'చే/చేత' విభక్తి చేరుతుంది. |

# తెలుగు వ్యాకరణము

## సరళాదేశ సంధి :

✷ కింది పదాలు చదువండి. పదంలోని చివరి అక్షరం కింద గీతలు గీయండి.

పూచెను, చూసెను, వచ్చెను, తినెను, చేసెన్, నడిచెన్, వెళ్ళెన్.................

పై పదాలను గమనిస్తే, ఆ పదాల చివర ను, న్ లు కనిపిస్తాయి. అంటే పదాల చివర 'న' కారం ఉన్నది.

ఈ 'న' కారాన్ని ద్రుతం అంటారు. ద్రుతం (న) చివరగల పదాలను 'ద్రుత ప్రకృతికాలు' అంటారు. కావున చూచెను, పూచెను, తినెను, చేసెన్, నడిచెన్ మొదలైన పదాలు ద్రుతప్రకృతికాలే.

(మీరు కూడా మరి కొన్ని ద్రుతప్రకృతిక పదాలు రాయండి.)

ఈ కింది వాటిని పరిశీలించండి.

| | | | |
|---|---|---|---|
| అ) | పూచెన్ + కలువలు | = | పూచెన్ + గలువలు |
| ఆ) | దెసన్ + చూచి | = | దెసన్ + జూచి |
| ఇ) | చేసెన్ + టక్కు | = | చేసెన్ + డక్కు |
| ఈ) | పాటిన్ + తప్పు | = | పాటిన్ + దప్పు |
| ఉ) | వడిన్ + పట్టి | = | వడిన్ + బట్టి |

పై ఉదా॥లు పరిశీలిస్తే,

'న్' కు 'క' పరమైతే 'క', 'గ' గా మారుతుంది.

'న్' కు 'చూ' పరమైతే 'చూ', 'జూ' గా మారుతుంది.

'న్' కు 'ట' పరమైతే 'ట', 'డ' గా మారుతుంది.

'న్' కు 'త' పరమైతే 'త', 'ద' గా మారుతుంది.

'న్' కు 'ప' పరమైతే 'ప', 'బ' గా మారుతుంది.

| | | | |
|---|---|---|---|
| అంటే | క | → | గ |
| | చ | → | జ |
| | ట | → | డ |
| | త | → | ద |
| | ప | → | బ లుగా మారాయి. |

క,చ,ట,త,ప లకు వ్యాకరణ పరిభాషలో పరుషాలని పేరు.

గ,జ,డ,ద,బ లకు వ్యాకరణ పరిభాషలో సరళాలని పేరు.

పై ఉదాహరణలలోని భావాన్ని బట్టి సూత్రీకరిస్తే,

ద్రుత ప్రకృతికాలకు పరుషాలు పరమైతే ఆ పరుషాలు సరళాలుగా మారుతాయి.

ఇప్పుడు కింది ఉదాహరణలను పరిశీలించండి.

పూచెన్ + కలువలు = పూచెన్ + గలువలు

⬇

పూచెన్ + గలువలు =
- పూచెఁగలువలు (ద్రుతం అరసున్న(ఁ) గా మారింది)
- పూచెంగలువలు (ద్రుతం సున్న(ం) గా మారింది)
- పూచెన్గలువలు (ద్రుతం మీద హల్లుతో కూడింది)
- పూచెను గలువలు (ద్రుతం మార్పు చెందకుండా వచ్చింది)

పై ఉదాహరణ ఆధారంగా సంధి జరిగిన విధానాన్ని సూత్రీకరిస్తే

**ఆదేశ సరళానికి ముందున్న ద్రుతానికి బిందు సంశ్లేషలు విభాషగా వస్తాయి.**

## శార్దూలం

✷ కింది రెండు పద్యపాదాలను గణవిభజన చేసి పరిశీలిద్దాం!

అ)

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| U U U | I I U | I U I | I I U | U U I | U U I | U |
| నాశీర్వా | దమునొ | జ్జచేఐ | దసితా | స్పందంగ | నొసంచి | తం |
| మ | స | జ | స | త | త | గ |



ఈ పాఠంలోని "ఆశాపాశ.......చంద్రమౌళీశ్వరా" పద్యాన్ని పరిశీలిస్తే

దీనిలో వరుసగా 'మ,స,జ,స,త,త,గ' గణాలు వచ్చాయి.

పద్యానికి నాలుగు పాదాలున్నాయి.

ప్రతిపాదంలో 'శ' రెండవ అక్షరంగా ఉన్నది. అంటే ప్రాస నియమం కలిగి ఉన్నది.

13వ అక్షరంతో యతి మైత్రి **(ఆ-అం)** చెల్లుతది.

ప్రతి పాదంలో 19 అక్షరాలున్నాయి.

ఈ లక్షణాలుగల పద్యం శార్దూలం.

## మత్తేభం

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| I I U | U I I | U I U | I I I | U U U | I U U | I U |
| చెవికిం | గుండల | మొప్పుగా | దుశ్రుత | మేచ్చేద | మ్మికిన్గం | కణం |
| స | భ | ర | న | మ | య | వ |

ఈ పాఠంలోని "చెవికింగుండల....నీతివాచస్పతీ"లోని పై పద్యపాదాన్ని పరిశీలిస్తే

దీనిలో వరుసగా 'స,భ,ర,న,మ,య,వ' గణాలు వచ్చాయి.

పద్యానికి నాలుగు పాదాలున్నాయి. ప్రతిపాదంలో 'వ' రెండవ అక్షరంగా ఉండి ప్రాసనియమం కలిగి ఉన్నది.

14వ అక్షరం యతి మైత్రి **(చె - చే)** చెల్లుతుంది.

ప్రతిపాదంలో 20 అక్షరాలున్నాయి.

ఈ లక్షణాలుగల పద్యం మత్తేభం.

## గసడదవాదేశ సంధి

✷ **కింది పదాలను కలిపినప్పుడు, ఏర్పడిన రూపాలను గమనించండి.**

అ) వాడు + కొట్టె = వాడుగొట్టె

ఆ) మీరు + చనుడు = మీరుసనుడు

ఇ) నీవు + టక్కరి = నీవుడక్కరి

ఈ) నిజము + తెలిసి = నిజముదెలిసి

ఉ) పాలు + పోక = పాలువోక

పై ఉదాహరణలు గమనించారు కదా! పూర్వపదం చివర ప్రథమా విభక్తి ప్రత్యయాలున్నాయి. పరపదం మొదట క,చ,ట,త,ప లున్నాయి. ఈ విధంగా ప్రథమా విభక్తి మీది ప్రత్యయాలకు కచటతపలు పరమైతే వాటి స్థానంలో గసడదవలు ఆదేశంగా వస్తాయి. అంటే.......

క → 'గ' గా మారుతుంది.

చ → 'స' గా మారుతుంది.

ట → 'డ' గా మారుతుంది.

త → 'ద' గా మారుతుంది.

ప → 'వ' గా మారుతుంది.

ప్రథమ మీది పరుషాలకు గ, స, డ, ద, వ లు బహుళముగానగు.

(క చ ట త ప లకు గ స డ ద వ లు ఆదేశంగా వస్తాయి)

✷ కింది పదాలను గమనించండి.

అ) కూరగాయలు – కూర + కాయ

ఆ) కాలుసేతులు – కాలు + చేయి

ఇ) టక్కుదెక్కులు – టక్కు + టెక్కు

ఈ) తల్లిదండ్రులు – తల్లి + తండ్రి

ఉ) ఊరువల్లెలు – ఊరు + పల్లె

పై పదాలు ద్వంద్వ సమాసానికి ఉదాహరణలే.



ద్వంద్వ సమాసంలో 'కూర + కాయ' అన్నప్పుడు 'క' స్థానంలో 'గ' వచ్చింది. ఈ విధంగా క చ ట త ప లకు గ స డ ద వ లు రావడాన్ని 'గసడదవాదేశం' అంటారు. అనగా "ద్వంద్వ సమాసంలో" మొదటి పదం మీద ఉన్న క చ ట త ప లకు గ స డ ద వ లు క్రమంగా వస్తాయి.

ద్వంద్వంబు పై పరుషములు గ, స, డ, ద, వ లగు

**4. కింది పదాలను కలుపండి. సంధి కార్యం తెలుపండి.**

అ) అక్క + చెల్లె = ______________

## తేటగీతి

✷ తేటగీతి పద్యం సూర్య, ఇంద్రగణాలతో ఏర్పడుతుంది. ఈ పద్యలక్షణాలు తెలుసుకోబోయే ముందు సూర్యగణాలు, ఇంద్రగణాలు అంటే ఏవేవో చూద్దాం.

సూర్య గణాలు (2) : 1) న గణం - I I I

2) హ గణం - U I

ఇంద్ర గణాలు (6) : 1) భ గణం - U I I

2) ర గణం - U I U

3) త గణం - U U I

4) న గము - I I I U

5) న లము - I I I I

6) స లము - I I U I

✷ ఇప్పుడు కింది ఉదాహరణను పరిశీలించండి.

ఉదా :

| | | | | |
|---|---|---|---|---|
| అతని | కూంతురు | శర్మిష్ఠ | యనంగ | నొప్పుఁ |
| I I I | U I I | U U I | I I I | U I |
| న | భ | త | న | హ |
| సూర్యగణం | ఇంద్రగణం | ఇంద్రగణం | సూర్యగణం | సూర్యగణం |

పై ఉదాహరణ ఆధారంగా తేటగీతి లక్షణాలను కింది విధంగా చెప్పవచ్చు.

**'తేటగీతి' పద్యలక్షణాలు :**

- ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి.
- ప్రతి పాదానికి వరుసగా ఒక సూర్యగణం, రెండు ఇంద్రగణాలు, రెండు సూర్యగణాలు ఉంటాయి.
- నాలుగో గణం మొదటి అక్షరం యతిమైత్రి స్థానం. ప్రాసయతి చెల్లుతుంది.
- ప్రాస నియమం లేదు.

**ప్రాసయతి**

ప్రాసస్థాన అక్షరానికి యతిని పాటించడం. పద్యపాదంలో రెండవ అక్షరానికి సాధారణ యతిమైత్రి స్థానంలోని తరువాతి అక్షరానికి యతిని పాటించడం.

## యణాదేశ సంధి

* కింది పదాలను విడదీయండి. విడదీసిన పదాలను కలిపి, కలిగిన మార్పులు గమనించండి.

ఉదా: అ) ✤ అత్యవసరం = అతి + అవసరం → అత్ + ఇ + అవసరం
→ అత్ + య్ + అవసరం → అత్యవసరం

✤ ప్రత్యుత్తరం = ప్రతి + ఉత్తరం → ప్రత్ + ఇ + ఉత్తరం
→ ప్రత్ + య్ + ఉత్తరం → ప్రత్యుత్తరం

✤ ప్రత్యేకం = ప్రతి + ఏకం → ప్రత్ + ఇ + ఏకం
→ ప్రత్ + య్ + ఏకం → ప్రత్యేకం

ఆ) ✤ అణ్వస్త్రం = అణు + అస్త్రం → అణ్ + ఉ + అస్త్రం
→ అణ్ + వ్ + అస్త్రం → అణ్వస్త్రం

✤ గుర్వౌన్నత్యం = గురు + ఔన్నత్యం → గుర్ + ఉ + ఔన్నత్యం
→ గుర్ + వ్ + ఔన్నత్యం → గుర్వౌన్నత్యం

ఇ) ✤ పిత్రార్జితం = పితృ + ఆర్జితం → పిత్ + ఋ + ఆర్జితం
→ పిత్ + ర్ + ఆర్జితం → పిత్రార్జితం

✤ మాత్రుపదేశం = మాతృ + ఉపదేశం → మాత్ + ఋ + ఉపదేశం
→ మాత్ + ర్ + ఉపదేశం → మాత్రుపదేశం

పై మూడు రకాల ఉదా॥ ద్వారా కింది అంశాలను గమనించవచ్చు. ఇ, ఉ, ఋ లకు అసవర్ణములు కలిస్తే, ఇ, ఉ, ఋ లకు ఆదేశంగా య్, వ్, ర్ లు అంటే య, వ, ర లు వస్తాయి. య, వ, ర లను 'యణ్ణులు' అని పిలుస్తారు. కావున ఇట్లా ఏర్పడిన సంధిని యణాదేశ సంధి అంటారు.

> ఇ, ఉ, ఋ లకు అసవర్ణములైన అచ్చులు పరమైనప్పుడు యణ్ణులు ఆదేశంగా వస్తాయి.

> అసవర్ణములు : సవర్ణములు కాని అచ్చులు.
>
> ఉదా : 'ఇ'కి, ఇ, ఈ లు కాకుండా మిగిలిన (అ ఆ; ఉ ఊ; ఋ ౠ; ఎ ఏ ఐ; ఒ ఓ ఔ) అచ్చులు.

# తెలుగు వ్యాకరణము

## యమకాలంకారం

* కింది పద్య పాదాలలో ఒకే రకంగా ఉన్న మాటలు (పదాలు) గుర్తించి రాయండి.

అ) లేమా! దనుజుల గెలువగ
లేమా! నీవేల కడగి లేచితివిటురా.

1. ________ 2. ________

ఆ) పాఱజూచిన పరసేన పాఱఁజూచు.

1. ________ 2. ________

పై ఉదాహరణల్లో మీరు రాసిన సమాధానాల ద్వారా, మీరు ఒక విషయాన్ని గుర్తించి ఉంటారు. ఒకే శబ్దంతో కూడిన పదాలు రెండుసార్లు వచ్చాయి కదా!

ఇటువంటి పదాలు ఒకే శబ్దంతో ఉన్నా అర్థంలో తేడా ఉంటుంది. ఒక పదం వచ్చిన తరువాత మరలా అదేపదం రావడం గమనించారుకదా! పై ఉదాహరణలో 'లేమా' అనే పదం రెండుసార్లు వచ్చింది. మొదటిపాదంలో 'లేమా'ను 'స్త్రీ' అనే అర్థంలో, రెండవ 'లేమా' ను చాలమా (గెలువజాలమా) అనే అర్థంలో ప్రయోగించడం జరిగింది.

అదే విధంగా 'పాఱజూచు' పదం కూడా రెండుఅర్థాల్లో ప్రయోగించబడింది. మొదటిదానికి అర్థం 'తేరిపారచూడటం' అని, రెండవ అర్థం 'పారిపోవ చూస్తుంది' అని. ఇటువంటి పదప్రయోగం జరిగినట్లయితే అది 'యమకం'.

యమకం లక్షణం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

పదాలు తిరిగి తిరిగివస్తూ అర్థభేదం కలిగి ఉంటే అది యమకాలంకారం. పదాల విరుపువల్ల అర్థభేదం సృష్టించడం దీని ప్రత్యేకత.

## 10వ తరగతి

ఆ + చోటు → ఆ + చ్చోటు;

ఈ + విధము → ఈ + వ్విధము;

ఏ + కాలము → ఏ + క్కాలము

ఇలా ద్విత్వం (ద్విరుక్తం)పైన ఉన్న దీర్ఘాచ్చు హ్రస్వంగా మారుతుంది.

ఆ + చ్చోటు → అచ్చోటు;

ఈ + వ్విధము → ఇవ్విధము;

ఏ + క్కాలము → ఎక్కాలము

త్రికం మీది అసంయుక్త హల్లునకు ద్విత్వం బహుళమౌతుంది.

బహుళం : ఒక వ్యాకరణ కార్యం నిత్యంగారావడం, రాకపోవడం, వికల్పంగారావడం, అన్యకార్యం రావడం – ఇట్లా నాలుగు విధాలుగా జరిగితే 'బహుళం' అంటారు.

ద్విరుక్తమైన హల్లు పరమైనప్పుడు ఆచ్ఛికమైన దీర్ఘం హ్రస్వమౌతుంది.

ఆచ్ఛికం : అచ్చ తెలుగు పదం

### త్రిక సంధి

* కింది పదాలను గమనించండి.

అ) అచ్చోటు → ఆ + చోటు

ఆ) ఇవ్విధము → ఈ + విధము

ఇ) ఎక్కాలము → ఏ + కాలము

పై పదాలలో పూర్వపదాల్లో ఆ, ఈ, ఏ లు ఉన్నాయి.

ఇవి సర్వనామాలు.

ఈ త్రికముమీద ఉన్న అసంయుక్త హల్లు ద్విత్వంగా మారుతుంది.

ఆ, ఈ, ఏ లను 'త్రికం' అంటారు.

# తెలుగు వ్యాకరణము

## రుగాగమ సంధి

* ఈ కింది పదాలను గమనించి విడదీయండి.

అ) పేదరాలు

ఆ) బీదరాలు

ఇ) బాలింతరాలు

పై పదాలను విడదీస్తే ఎట్లా ఉంటాయో గమనిద్దాం. ఎట్లా మారాయో పరిశీలిద్దాం.

అ) పేద + ఆలు → పేదరాలు

ఆ) బీద + ఆలు → బీదరాలు

ఇ) బాలింత + ఆలు → బాలింతరాలు

పేద + ఆలు → పేద + ర్ + ఆలు → పేదరాలు

బీద + ఆలు → బీద + ర్ + ఆలు → బీదరాలు

బాలింత + ఆలు → బాలింత + ర్ + ఆలు → బాలింతరాలు

- పై మూడు సందర్భాలలో పర పదం 'ఆలు'
- పేద, బీద, బాలింత పదాలకు 'ఆలు' పరమైంది.
- పేద, బీద, బాలింత మొదలైన శబ్దాలను 'పేదాదులు' అంటారు.
- పేదాదిపదాలకు 'ఆలు' అనే పదం కలిసినప్పుడు 'ర్' అనే అక్షరం అదనంగా వచ్చింది.
- 'ర్' అనేది అదనంగా రావడాన్ని 'రుగాగమం' అంటారు.
- దీన్నే ఇట్లా కూడా చెప్పవచ్చు

పేదాది శబ్దాలకు 'ఆలు' శబ్దం పరమైనప్పుడు రుగాగమమవుతుంది.

ఒక వర్ణం మిత్రుడివలె అదనంగా చేరడమే 'ఆగమం'.

- పైన చెప్పిన మూడు పదాలలో పూర్వపదం విశేషణం, ఉత్తరపదం విశేష్యం (నామవాచకం) ఇలా విశేషణ విశేష్యాలతో కూడిన పదాన్ని కర్మధారయమంటారు.

- కర్మధారయమందు పేదాది శబ్దాలకు 'ఆలు' శబ్దం పరమైతే రుగాగమమవుతుంది.

# తెలుగు వ్యాకరణము

పైన చెప్పిన పేదాది పదాలు తెలుగుపదాలు. ఇప్పుడు సంస్కృతానికి సమానమైన (తత్సమ) పదాలకు ఆలు శబ్దం పరమైతే ఏం జరుగుతుందో పరిశీలిద్దాం.

గుణవంత + ఆలు → గుణవంతురాలు

బుద్ధిమంత + ఆలు → బుద్ధిమంతురాలు

శ్రీమంత + ఆలు → శ్రీమంతురాలు

ఈ సందర్భాలలో కూడా 'ర్' వస్తుంది. కానీ స్వల్పమైన తేడా వచ్చింది గమనించారా? అదేమిటో పరిశీలిద్దాం!

గుణవంత + ఆలు → గుణవంత + ఉ+ ఆలు → గుణవంతు + ఆలు → గుణవంతు + ర్ + ఆలు → గుణవంతురాలు

శ్రీమంత + ఆలు → శ్రీమంత + ఉ+ ఆలు → శ్రీమంతు + ఆలు → శ్రీమంతు + ర్ + ఆలు → శ్రీమంతురాలు

అలాగే

బుద్ధిమంత + ఆలు → బుద్ధిమంత + ఉ+ ఆలు → బుద్ధిమంతు + ఆలు → బుద్ధిమంతు + ర్ + ఆలు → బుద్ధిమంతురాలు

పై మూడుచోట్ల తత్సమపదాలకు 'ఆలు' కలిస్తే మొదటిపదం చివర ఉన్న అచ్చు 'అ'కారానికి బదులు 'ఉ' కారము వచ్చి తరువాత రుగాగమయింది. దీన్ని ఇట్లా చెప్పవచ్చు.

- **కర్మధారయమందు తత్సమ శబ్దములకు 'ఆలు' శబ్దము పరమైనప్పుడు పూర్వపదం చివరఉన్న 'అకారానికి' ఉకారము వచ్చి రుగాగమం అయింది.**

## ఛేకానుప్రాసాలంకారము

* **ఈ వాక్యాన్ని పరిశీలించండి.**

నీటిలో పడిన <u>తేలు</u> <u>తేలు</u>తదా!

ఈ వాక్యంలో తేలు, తేలు అనే పదాలకు అర్థాలు వేరు వేరుగా ఉన్నాయి. ఆ పదాలు వెంటవెంటనే ప్రయోగించబడ్డాయి. హల్లుల జంట అర్థభేదంతో వెంటవెంటనే వాడబడితే దానిని **'ఛేకానుప్రాసాలంకారం'** అంటారు.

మరికొన్ని వాక్యాలు చూడండి. సమన్వయం చేయండి.

అ) అరటితొక్క తొక్కరాదు.

ఆ) నిప్పులో పడితే కాలు కాలుతుంది.

ఇ) తమ్మునికి చెప్పు! చెప్పు తెగిపోకుండా నడువుమని.

**హల్లుల జంట అర్థభేదంతో అవ్యవధానంగా వస్తే ఛేకానుప్రాసం.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఉదా: దివ్యైరావతం | = | దివ్య | + | ఐరావతం | = | ( అ + ఐ = ఐ ) |
| అ) దేశైశ్వర్యం | = | ________ | + | ________ | = | ( ) |
| ఆ) అష్టైశ్వర్యాలు | = | ________ | + | ________ | = | ( ) |
| ఉదా: ఘనౌషధి | = | ఘన | + | ఓషధి | = | ( అ + ఓ = ఔ ) |
| అ) వనౌషధి | = | ________ | + | ________ | = | ( ) |
| ఆ) మహౌషధి | = | ________ | + | ________ | = | ( ) |
| ఉదా: రసౌచిత్యం | = | రస | + | ఔచిత్యం | = | ( అ + ఔ = ఔ ) |
| అ) దివ్యౌషధం | = | ________ | + | ________ | = | ( ) |
| ఆ) నాటకౌచిత్యం | = | ________ | + | ________ | = | ( ) |

పైన ఇచ్చిన పదాలను విడదీసినప్పుడు మీరు గమనించిన విషయాలు సరిచూడండి.

అ) ఈ సంధి ఏర్పడేటప్పుడు ప్రతి సారి పూర్వస్వరంగా 'అ, ఆ' లలో ఒకటి వచ్చింది.

ఆ) పరస్వరం స్థానంలో వరుసగా ఏ, ఐ, ఓ, ఔ లున్నాయి.

ఇ) 'అ' కారానికి ఏ, ఐ లు కలిసినప్పుడు 'ఐ' వచ్చింది.

ఈ) 'అ' కారానికి ఓ, ఔ లు కలిసినప్పుడు 'ఔ' వచ్చింది.

**ఐ, ఔ లను 'వృద్ధులు' అంటారు.**

అంటే...

i) 'అ' కారానికి ఏ, ఐ లు పరమైతే 'ఐ' వస్తుంది.

ii) 'అ' కారానికి ఓ, ఔ లు పరమైతే 'ఔ' వస్తుంది.

'వృద్ధుల'వల్ల ఏర్పడిన సంధి కనుక ఇది వృద్ధి సంధి.

**సూత్రం** : అకారానికి (అ, ఆ లకు) ఏ, ఐ లు పరమైతే 'ఐ' కారం, ఓ, ఔ లు పరమైతే 'ఔ' కారం ఏకాదేశంగా వస్తాయి.

## రూపకాలంకారము

* కింది వాక్యాలను పరిశీలించండి.

(i) ఉపాధ్యాయుడు జ్ఞానజ్యోతులను ప్రకాశింపజేస్తాడు.

(ii) బతుకాటలో గెలుపు ఓటములు సహజం.

(iii) వానజాణ చినుకుపూలను చల్లింది.

(iv) నవ్వులనావలో తుళ్ళుతూ పయనిస్తున్నాం.

పై వాక్యాలను గమనించారు కదా! ఏం అర్థమయ్యింది.



మొదటి వాక్యంలో జ్ఞానమే జ్యోతిగా చెప్పబడింది. ఇందులో జ్ఞానం ఉపమేయం. జ్యోతి ఉపమానం. ఈ రెండింటికి భేదం లేనట్లు (అభేదం)గా చెప్పబడింది. ఇట్లా అభేదం చెప్పడాన్నే **'రూపకాలంకారం'** అంటారు.

**లక్షణం :** ఉపమేయానికి, ఉపమానానికి భేదం (తేడా) ఉన్నా, లేనట్లు చెపితే అది రూపకాలంకారం.

ఉదా॥ నగరారణ్య హోరు నరుడి జీవనఘోష.

**సమన్వయం :** ఇందులో నగరం ఉపమేయం. అరణ్యం ఉపమానం. ఇక్కడ ఉపమేయమైన నగరానికి, ఉపమానమైన అరణ్యానికి భేదం ఉన్నా, లేనట్లే చెప్పబడింది. కాబట్టి ఇది రూపకాలంకారం.

(ii) (iii) (iv) లలో ఒక వాక్యానికి సమన్వయం రాయండి.

ఇలాంటివి పాఠంలో వెతికి రాయండి. సమన్వయం చేయండి.

## ప్రత్యక్ష కథనం

* కింది వాక్యాలను పరిశీలించండి.

అ) "అక్కా! ఆ చెరువు జూడు."

ఆ) "నేను రాన్రా తమ్ముడు."

ఇ) "పిల్లలూ! రేపు బీర్‌పూరు జాతరకు వెళుతున్నాను."

ఈ) "మేమూ వస్తాం సర్."

పై వాక్యాలను పరిశీలించారు గదా!

పై వాక్యాలు నేను, మేము మొదలైన వారు చెబుతున్నట్లుగా ఉన్నాయి కదా!

ఇట్లా ఉత్తమపురుషలోని వాక్యాలు సాధారణంగా ప్రత్యక్షంగా చెప్పుతున్నట్లు ఉంటాయి. కాబట్టి ఇవి "ప్రత్యక్ష" కథనంలో ఉన్న వాక్యాలు. - ప్రత్యక్ష కథనానికి ఉద్ధరణ చిహ్నాలు ( "   " ) ఉండాలి.

**కింది ఉదాహరణలను పరిశీలించండి.**

అ) "మనుషులంతా పుట్టుకతో సమానం, ఎవరూ ఎక్కువకాదు, ఎవరూ తక్కువ కాదు" అన్నాడు భాగ్యరెడ్డి వర్మ.

ఆ) రుద్రమదేవితో తల్లి నారాంబ "నువ్వు నేను మామూలు స్త్రీలం కాదు. నువ్వు పట్టమహిషివి, నేను భావి చక్రవర్తిని, మనకు కండ్లు మటుకే ఉండాలి కాని కన్నీళ్ళు ఉండకూడదు" అన్నది.

పై ఉదాహరణలను పరిశీలిస్తే ప్రత్యక్ష కథనంలో రాసేటప్పుడు కింది నియమాలను గుర్తుంచుకోవాలని తెలుస్తున్నది.

- ఒకరు చెప్పిన మాటలు / వాక్యాలను చెప్పింది చెప్పినట్లే రాయాలి.
- ఆ మాటలకు / వాక్యాలకు ఉద్ధరణ చిహ్నాలు ఉండాలి.
- ప్రథమపురుషలో ఉన్న పదాలు (అనగా తమను, తమ, తాను, తాము వంటి పదాలు) ఉత్తమ పురుషలోనికి నేను, మేముగా మారుతాయి.

## పరోక్ష కథనం

* **కింది వాక్యాలు చదువండి.**

అ) హర్షవర్ధన్ తాను రానని హర్షిణితో అన్నాడు.

ఆ) ప్రధానోపాధ్యాయుడు చెప్పినట్లు చేస్తామని పిల్లలు అన్నారు.

ఇ) తనను క్షమించమని రాజు తన మిత్రునితో అన్నాడు.

పైనున్న వాక్యాలు చదివారు కదా!

ఇవి సూటిగా వాళ్లే చెప్తున్నట్లుకాకుండా! ఇంకొకళ్ళు చెప్తున్నట్లున్నాయి కదా!

ఇలాంటి వాక్యాలను "పరోక్ష కథనం"లో ఉన్న వాక్యాలు అంటారు.

వీటిలో ఉద్ధరణ చిహ్నాలు ఉపయోగించవలసిన అవసరం లేదు.

# తెలుగు వ్యాకరణము

**కింది వాక్యాలను చదువండి. ఏం మార్పు జరిగిందో చెప్పండి.**

అ) "నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను" అన్నాడు శ్రీనివాస్. (ప్రత్యక్ష కథనం)

ఆ) తాను తన దేశాన్ని ప్రేమిస్తున్నానని శ్రీనివాస్ అన్నాడు. (పరోక్ష కథనం)

మొదటి వాక్యంలో శ్రీనివాస్ మాటలకు ఉద్ధరణ చిహ్నాలు పెట్టారు.

రెండవ వాక్యంలో శ్రీనివాస్ మాటలను ఇంకొకరు చెప్పినట్లు రాశారు.

ఇందుకోసం ఉద్ధరణ చిహ్నాలు తీసేసి "అని" చేర్చి వాక్యం రాశారు.

మొదటిది ప్రత్యక్ష కథనం. రెండవది పరోక్ష కథనం.

పై ఉదాహరణల పరిశీలన ద్వారా పరోక్ష కథన వాక్యాలు రాసేటప్పుడు కింది నియమాలను గుర్తుంచుకోవాలని తెలుస్తున్నది.

పరోక్ష కథనంలో ఉద్ధరణ చిహ్నాలు తొలగించి "అని" చేరుస్తారు.

ఉత్తమ పురుష పదాలు **నేను, మేము, నా, మా** వంటివి. ప్రథమ పురుష పదాలుగా **తాను, తాము, తన తమ** లుగా మారుతాయి.

పాఠంలోని పరోక్ష కథన వాక్యాలను గుర్తించండి. వాటిని ప్రత్యక్ష కథన వాక్యాలుగా మార్చండి.


## ఆటవెలది

* కింది పద్యపాదాలను గమనించండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| | న | హ | హ | సల | సల |
| | III | UI | UI | IIUI | IIUI |
| అ) | బ్రతుక | వచ్చుఁ | గాక | బహుబంధ | నములైన |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | హ | హ | హ | హ | హ |
| | UI | UI | UI | UI | UI |
| ఆ) | వచ్చుఁ | గాక | లేమి | వచ్చుఁ | గాఁక |





| | | | | | |
|---|---|---|---|---|---|
| | హ | న | హ | సల | సల |
| | UI | III | UI | IIUI | IIUI |
| ఇ) | జీవ | ధనము | లైనఁ | జెడు గాక | పడుఁగాక |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | హ | న | హ | హ | న |
| | UI | III | UI | UI | III |
| ఈ) | మాట | దిరుగ | లేరు | మాన | ధనులు |

1. పై పద్యంలో 4 పాదాలున్నాయి.
2. ప్రతి పాదానికి ఐదు గణాలు ఉన్నాయి.
3. 1, 3 పాదాల్లో వరుసగా మూడు సూర్యగణాలు, రెండు ఇంద్రగణాలు ఉన్నాయి.
4. 2, 4 పాదాల్లో ఐదు సూర్యగణాలు ఉన్నాయి.
5. ప్రతి పాదంలో 4వ గణంలోని మొదటి అక్షరం యతి చెల్లింది.
6. ప్రాసనియమం పాటించలేదు.

* ఇట్లాంటి లక్షణాలున్న పద్యాన్ని **'ఆటవెలది'** పద్యం అని అంటారు.

♦ కింది పద్యపాదాన్ని గణ విభజన చేసి ఏ పద్యపాదమో గుర్తించండి.

"వటుని కాళ్ళు గడుగ వరహేమఘటమున".

# తెలుగు వ్యాకరణము

## అతిశయోక్తి అలంకారం

* కింది ఉదాహరణను పరిశీలించండి.

ఉదా: హిమాలయ శిఖరాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

హిమాలయ పర్వతాలు చాలా ఎత్తుగా ఉంటాయి. కాని అవి నిజంగా ఆకాశాన్ని తాకవు. కాని వాటిని ఎక్కువచేసి చెప్పడంవల్ల 'ఆకాశాన్ని తాకుతున్నాయి' అని అంటున్నాము.

- **ఏదైనా ఒక వస్తువును గాని, విషయాన్ని గాని ఉన్నదాని కంటే ఎక్కువ చేసి చెప్పడం 'అతిశయోక్తి' అలంకారం.**

* కింది లక్ష్యాలను పరిశీలించండి. అలంకారం గుర్తించండి.

(కింది పద్యం సీతాదేవి, అశోకవనంలో హనుమంతుని విరాడ్రూప దర్శన సందర్భంలోనిది)

అ) కం. చుక్కలు తల పూవులుగా
నక్కజముగ మేను పెంచి యంబరవీథిన్
వెక్కసమై చూపట్టిన
నక్కోమలి ముదము నొందె నాత్మస్థితిలోన్. - మొల్ల రామాయణం

ఆ) మా ఊర్లో సముద్రమంత చెరువు ఉన్నది.

ఇ) అభిరాం తాటి చెట్టంత పొడవు ఉన్నాడు.


## స్వభావోక్తి అలంకారం

* కింది ఉదాహరణను పరిశీలించండి.

శివాజీ ఎఱ్ఱబడిన కన్నులతో అదిరిపడే పై పెదవితో ఘనహుంకారముతో కదలాడే కనుబొమ్మ ముడితో గర్జిస్తూ "గౌరవించదగిన, పూజించదగిన స్త్రీని బంధించి అవమానిస్తావా?" అని సోన్‌దేవుని మందలించాడు.

పై వాక్యంలో కన్నులు ఎఱ్ఱబడటం, పై పెదవి అదరడం, గట్టిగా హుంకరించడం, కనుబొమ్మ ముడి కదలాడటం కోపంగా ఉన్నప్పుడు కలిగే స్వభావాలు. ఇట్లా ఏదైనా విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా వర్ణించడం కూడా ఒక అలంకారమె. దీన్ని 'స్వభావోక్తి' అలంకారం అంటారు.





**స్వభావోక్తి అలంకారం : విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా వర్ణించడమే 'స్వభావోక్తి అలంకారం'.**

# తెలుగు వ్యాకరణము

## బహువ్రీహి సమాసం

* కింది సమాసపదాలను వాటి విగ్రహవాక్యాలను పరిశీలించండి.

అ) ఆజానుబాహుడు – జానువుల వరకు బాహువులు కలవాడు.

ఆ) ముక్కంటి – మూడు కన్నులు కలవాడు.

ఇ) గరుడ వాహనుడు – గరుడుడు వాహనముగా కలవాడు.

ఈ) చతుర్ముఖుడు – నాలుగు ముఖాలు కలవాడు.

ఉ) పద్మాక్షి – పద్మం వంటి కన్నులు కలది.

పై పదాలలో మొదటి పదానికి గాని రెండవ పదానికి గాని ప్రాధాన్యం లేదు. రెండు పదాలు మరో పదం యొక్క అర్థాన్ని స్ఫురింపజేస్తున్నాయి. ఇలా మరో పదం యొక్క అర్థానికి ప్రాధాన్యం ఉన్న సమాసాన్ని **"బహువ్రీహి"** సమాసం అంటారు.

ఉదా: 'చక్రపాణి' అనే సమాస పదంలో 'చక్రము' అనే పదానికి ప్రాధాన్యం లేదు. 'పాణి' (చేయి) అనే పదానికి కూడా ప్రాధాన్యం లేదు. చక్రము పాణియందు కలిగిన వానికి ప్రాధాన్యం ఉన్నది. ఇట్లా సమాసంలో పదాల ద్వారా వచ్చే మరో పదము యొక్క అర్థానికి ప్రాధాన్యం ఉన్నది కాబట్టి ఇది బహువ్రీహి సమాసం.

**అన్యపదార్థ ప్రాధాన్యం బహువ్రీహి.**

**3. కింది వాక్యాలను వ్యవహారభాషలోనికి మార్చండి.**

ఉదా: పట్టణము అలంకారముగా నుండుటకు అందరును ఉత్సాహముతో పాటుపడిరి.

పట్టణం అలంకారంగా ఉండడానికి అందరూ ఉత్సాహంతో పాటుపడ్డారు.

అ) ఈ మందిరము నందే పారశీకపు రాయబారికిని, అతని అనుచరవర్గమునకును బస ఏర్పాటు చేసిరి.

______________________________

ఆ) నీటి కాలువలు, జలాశయములు, జలపాతములు అచ్చెరువు గొల్పుచుండెను.

______________________________

ఇ) పెద్ద అధికారుల యొక్కయు మందిరములన్నియు లోపలి కోటలో నుండుచుండెను.

______________________________

ఈ) వజ్రములకు గోలకొండ పుట్టినిల్లే గదా!

______________________________

ఉ) పట్టణములోనికి సరుకంతయు బంజారాదర్వాజా ద్వారానే వచ్చుచుండును.

______________________________

# తెలుగు వ్యాకరణము

## సీసపద్యం

* కింది తరగతులలో తేటగీతి, ఆటవెలది పద్యాలు తెలుసుకున్నారు కదా! ఇప్పుడు 'సీస పద్య' లక్షణాలను పరిశీలిద్దాం.

కింది ఉదాహరణలను పరిశీలించండి.

ఉదా:

| | | | |
|---|---|---|---|
| ర | సల | ర | సల |
| U I U | I I U I | U I U | I I U I |
| క్రాకతీ | యులకంచు | గ్రంట ప్రో | గిననాడు |
| ఇంద్ర | ఇంద్ర | ఇంద్ర | ఇంద్ర |

| | | | |
|---|---|---|---|
| నగ | నగ | న | హ |
| I I I U | I I I U | I I I | U I |
| కర్రకు రా | జులకు త | త్తరలు | పుట్టె |
| ఇంద్ర | ఇంద్ర | సూర్య | సూర్య |

| | | | |
|---|---|---|---|
| త | ర | ర | సల |
| U I U | U I U | U I U | I I U I |
| కాప్తయ్య | నాయకుం | దేప్పుసూ | పినవాడు |

| | | | |
|---|---|---|---|
| సల | సల | హ | న |
| I I U I | I I U I | U I | I I I |
| ప్తరరాజు | లకు గుండె | ప్తట్టు | కొనియె |

**సీసపద్య లక్షణం :**

- ఇందులో నాలుగు పాదాలుంటాయి.
- ప్రతిపాదంలో ఆరు ఇంద్రగణాలు, రెండు సూర్యగణాలు వరుసగా ఉంటాయి.
- పద్యపాదం రెండు సమభాగాలుగా ఉంటుంది.
- రెండు భాగాల్లోను మూడో గణంలోని మొదటి అక్షరం యతి లేదా ప్రాస యతి.
- ప్రాసనియమం లేదు.
- తేటగీతి లేదా ఆటవెలది దీనికి చివరగా ఉంటుంది.

పై పద్యపాదాల్లో –

- ఒక్కొక్కటి రెండు భాగాలుగా ఉన్నాయి.
- రెండు భాగాల్లో కలిపి ఎనిమిది గణాలున్నాయి. (ఆరు ఇంద్రగణాలు + రెండు సూర్యగణాలు)
- యతి, ప్రాస యతులు (కా–గ; ర–ర) (ప–పు; ప–ప) ఉన్నాయి.
- ప్రాసనియమం లేదు. వీటిని బట్టి ఇది సీసపద్యం అని గుర్తించవచ్చు.

## శ్లేషాలంకారం

* కింది వాక్యాలను పరిశీలించండి.

అ) మిమ్ముమాధవుడు రక్షించుగాక!

అర్థం 1. మిమ్ము మాధవుడు (విష్ణువు) రక్షించుగాక!

2. మిమ్ము ఉమాధవుడు (శివుడు) రక్షించుగాక!

ఆ) మానవ జీవనం సుకుమారం.

అర్థం 1. మా నవ (ఆధునిక) జీవనం సుకుమారమైంది.

2. మానవ (మనిషి) జీవనం సుకుమారమైంది.

పై అర్థాలను గమనించినారు కదా! ఒకే శబ్దం రెండు వేర్వేరు అర్థాలనందిస్తున్నది. (విభిన్న అర్థాలు ఆశ్రయించి ఉన్నాయి.) ఇట్లా విభిన్న అర్థాలను కలిగి ఉండే పదాలుంటే దానిని **'శ్లేషాలంకారం'** అని అంటారు.